www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
08 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:270

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## 'సత్యం, న్యాయం సాధించిన విజయం'

- 4 నెలల తర్వాత లోక్‌సభకు రాహుల్
- స్వాగతం పలికిన 'ఇండియా' కూటమి నేతలు
- ట్విట్టర్ బయో మార్చిన రాహుల్ గాంధీ

**నేషనల్ బ్యూరో-విశాల భారతి:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. సుప్రీంకోర్టు స్టేతో పార్లమెంటు సభ్యత్వాన్ని లోక్ సభ సచివాలయం పునరుద్ధరించిన నేపథ్యంలో.. నాలుగు నెలల తర్వాత తొలిసారి రాహుల్ గాంధీ సోమవారం సభకు వచ్చారు. సభలోకి వచ్చేముందు ఆయన పార్లమెంట్ ప్రాంగణంలోని మహాత్ముడి విగ్రహానికి నివాళి అర్పించారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు ఆయన్ను సాదరంగా పార్లమెంట్‌లోని ఆహ్వానించారు. రాహుల్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. రాహుల్ లోక్‌సభ సభ్యత్వం

..మిగతా 3 లో







# పుడమితల్లిని వీడిన ప్రజాగాయకుడు..

## ముగిసిన గద్దర్ అంత్యక్రియలు

### అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు
### గద్దర్ భౌతికకాయానికి సీఎం కేసీఆర్ నివాళి..
### గద్దర్ భార్యకు సోనియాగాంధీ లేఖ..
### అంతిమయాత్రలో విషాదం
### సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ గుండెపోటుతో మృతి

**తెలంగాణ బ్యూరో-విశాల భారతి:**

అమ్మా తెలంగాణమా అంటూ తెలంగాణ ప్రజల హృదయాలను తాకిన ఆ ధిక్కార స్వరం ఇక సెలవు తీసుకుంది. తెలంగాణ గోసకు పతాకమై నిలుస్తూ.. జనం గుండెలను రగిలించిన ఆ గానం తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. మాటలనే పాటలుగా మలిచి ఉర్రూతలూగించిన ప్రజా యుద్ధనౌక ప్రస్థానం ముగిసిపోయింది. బండెనక బండి కట్టి తరలొచ్చిన అభిమానలోకం వాలిపొతున్న పొద్దుకు విప్లవ జోహార్లంటూ కన్నీటి వీడ్కోలు పలికింది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సందర్శనార్థం ఉంచిన గద్దర్ భౌతికకాయానికి రాజకీయ, సినీ ప్రముఖులు నివాళులర్పించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి.. ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జానారెడ్డి, శ్రీధర్‌బాబు, వీహెచ్, బీజేపీ నేతలు రఘునందన్‌రావు, మేయర్ విజయలక్ష్మి, వామపక్షాల నేతలు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, విమలక్క, సినీ ప్రముఖులు పరుచూరి గోపాలకృష్ణ, మోహన్‌బాబు, మనోజ్, నాగబాబు, నిహారిక, అలీ, ఎన్‌శంకర్‌తో పాటు అనేక కవులు, కళాకారులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి గద్దర్‌కు నివాళి అర్పించారు. గద్దర్ పోరాటం, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాకారుల ఆటాపాటల మధ్య మధ్యాహ్నం పన్నెండున్నరకు ఎల్బీ స్టేడియం నుంచి గద్దర్ అంతిమయాత్ర ప్రారంభమైంది. డప్పు దరువులు జానపద కళాకారుల ఆటపాటలతో.. నాంపల్లిలోని గన్‌పార్కు అమరవీరుల స్తూపం వద్దకు చేరుకున్న గద్దర్ అంతిమయాత్ర.. బషీర్ బాగ్ మీదుగా ట్యాంక్ బండ్ మీదుగా తరలివెళ్లింది. గద్దర్ అంతిమయాత్ర సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన జనంతో.. గన్‌పార్కు పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

**గద్దర్ భౌతికకాయానికి సీఎం కేసీఆర్ నివాళి..**

అల్వాల్‌లోని గద్దర్ నివాసానికి వెళ్లిన సీఎం కేసీఆర్.. ఆయన భౌతికకాయానికి పూల దండ వేసి ఘన నివాళులర్పించారు. సీఎంతో పాటు మంత్రులు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రజాగాయకుడిని స్మరించుకున్నారు. అనంతరం గద్దర్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. సానుభూతి తెలియజేశారు. అతని మృతిని స్మరించుకుంటూ తెలంగాణ సమాజానికి, ఉద్యమ స్ఫూర్తికి లోటు ఏర్పడిందన్నారు. గద్దర్ పాటల రూపంలో తెలంగాణ ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచిపోతారని తెలిపారు. అంబేడ్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపం, ట్యాంక్‌బండ్ మీదుగా అంతిమయాత్ర.. మహాబోధి స్కూల్ ఆవరణకు చేరుకోగా.. గద్దర్ అమర్ రహే అంటూ అభిమానుల నినాదాలు చేశారు. పాఠశాల ఆవరణలో గద్దర్ అంతిమ సంస్కారాలు జరిగాయి. ప్రభుత్వ లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు ముగిశాయి.

2




## 'మూడేళ్లలో రూపురేఖలు మారిపోతాయి'

### హైదరాబాద్ పై మంత్రి కేటీఆర్... అధికారులతో సమీక్ష

**హైదరాబాద్-విశాల భారతి:**

హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులతో.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు అందరి సమన్వయంతో అన్ని శాఖల అధికారులు ఒక్క దగ్గర ఉండాలన్న లక్ష్యంతో వార్డు ఆఫీసులు ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. నగర ప్రజల సమస్యల పరిష్కారంలో జీహెచ్ఎంసీది ముఖ్య పాత్రని అన్నారు. ఏ శాఖ అధికారులైనా బల్దియా అనుమతి తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలోనే జవహర్‌నగర్ డంప్ యార్డ్ కెపాసిటీ 8,000 టన్నులు దాటిపోయిందని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు కొత్త డంప్ యార్డుల కోసం భూమిని గుర్తించాలని రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా జనావాసాలకు దూరంగా ఉండేలా హైదరాబాద్‌కు 50 సంవత్సరాల వరకు ఇబ్బందులు లేకుండా

..మిగతా 3 లో



## సీవీ ఆనంద్ సహా ముగ్గురికి డీజీలుగా పదోన్నతి

### -ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్‌విశాల భారతి:** తెలంగాణలో ముగ్గురు అదనపు డీజీలు, డీజీలుగా పదోన్నతులు పొందారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీవీ ఆనంద్, రాజీవ్ రతన్, జితేందర్‌లు డీజీలుగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం సీవీ ఆనంద్ హైదరాబాద్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. జితేందర్ హోంశాఖ కార్యదర్శిగా ఉన్నారు. పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఎండీగా రాజీవ్ రతన్ విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా, గతేడాది నవంబర్‌లో సీఐడీ డీజీ గోవింద్ సింగ్, డిసెంబర్‌లో మహేందర్ రెడ్డి, రెండు నెలల క్రితం ఉమేష్ పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత మూడు డీజీ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఐదుగురు పోలీస్ ఉన్నతాధికారులు డీజీ హోదాలో ఉంటారు. గత కొన్ని నెలలుగా డీజీ పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ముగ్గురికి డీజీ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## పీపుల్స్ ప్లాజాలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో...

- ప్రారంభించిన మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్...

**హైదరాబాద్ విశాల భారతి:** చేనేత దినోత్సవం పురస్కరించుకొని సోమవారం హైదరాబాదులోని పీపుల్స్ ప్లాజాలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను మంత్రులు సత్యవతి రాథోడ్ శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచిన చేనేత వస్త్రాల ను పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన జీవన విధానంతో ముడిపడి ఉన్నాయని, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. జాతీయ వినియోగదారులను చేనేత వస్త్రాల వైపుకు ఆకర్షించడంతో పాటు చేనేత వస్త్రాల విక్రయాలను పెంచడం, చేనేత రంగాన్ని ప్రోత్సహించడం ఈ ఎక్స్‌పో ప్రధాన లక్ష్యమన్నారు. తెలంగాణ ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాలను దేశవ్యాప్తంగా మార్కెట్ కల్పించడానికి ఒక గొప్ప వేదిక ఈ ఎక్స్‌పో అని తెలిపారు. మన నేతన్నల అద్భుతమైన నైపుణ్యం చేనేత వస్త్రాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మంత్రి కోరారు. ఈ ఎక్స్‌పోలో టీఎస్కో ఉత్పత్తులపై 20 నుంచి 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వనమాకు సుప్రీంకోర్టులో ఊరట..

### -హైకోర్టు తీర్పుపై స్టే

**తెలంగాణ బ్యూరోవిశాల భారతి:** కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వనమా అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన సర్వోన్నత న్యాయస్థానం.. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో వనమా వెంకటేశ్వరరావు తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆయన్ను అనర్హుడిగా ప్రకటించమని కోరుతూ జలగం వెంకటరావు గతంలో తెలంగాణ హైకోర్టును

..మిగతా 3 లో



# వీరుడా సెలవిక

ఏ రాజ్యం వేధించిందో..
ఆ రాజ్యమే తరలివచ్చింది!
ఏ రాజ్యమైతే నువ్వొద్దని అనుకుందో..
ఆ రాజ్యమే ఇప్పుడు నిను తలచుకుంటోంది!
ఏ రాజ్యం నీ దేహంలో తూటా దించిందో..
ఆ రాజ్యమే తూటాలు పేల్చి నివాళి అర్పించింది!
ధీరుడా నీకు మరణం లేదు.. వీరుడా నీ గళానికి విరామం లేదు.
కామ్రేడ్.. నీకు సెలవిప్పటికి.. నీ పాట వినబడాలి ఎప్పటికీ..

..... విశాల భారతి, తెలుగు దినపత్రిక














# పుడమితల్లిని వీడిన ప్రజాగాయకుడు..

**గద్దర్ భార్యకు సోనియాగాంధీ లేఖ..**

మరోవైపు ప్రజాగాయకుడు మరణ వార్త తెలిసి తాను చాలా బాధపడినట్లు.. గద్దర్ భార్య విమలరావుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ సోనియాగాంధీ లేఖ రాశారు. కళను, సంస్కృతిని వ్యక్తీకరణ సాధనాలుగా ఉపయోగించి అణగారిన వర్గాల్లో పోరాట పటిమను పెంచడంలో గద్దర్ కీలక పాత్ర పోషించారని ఆమె కొనియాడారు. గద్దర్ తన పాటలతో ప్రజా సమస్యలపై అవగాహన పెంచేందుకు అంకితభావంతో, నిబద్ధతతో పని చేశారని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ఈతరం వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్న సోనియాగాంధీ గద్దర్ కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియచేశారు.

**సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ గుండెపోటుతో మృతి**

మరోవైపు గద్దర్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వచ్చిన ఉర్దూ పత్రిక సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ గుండెపోటుతో మృతి చెందారు. గద్దర్‌ను తరలిస్తున్న వాహనంలో ఆయన కూడా ఉన్నారు. ఒక్కసారిగా గుండెనొప్పితో కిందపడిపోయారు. పక్కన ఉన్నవారు ఆయనను ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.












# 'సత్యం, న్యాయం సాధించిన విజయం'

మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరణను సత్యం, న్యాయం సాధించిన విజయంగా అభివర్ణించారు కాంగ్రెస్ నేతలు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కించపరచడానికి బదులు పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యం గెలిచింది.. భారత్ గెలుస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్నారు. పార్లమెంట్‌లో దేశ గొంతుకను రాహుల్ గాంధీ వినిపిస్తారని.. నిశ్శబ్దంగా ఉండరని తెలిపారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడంపై బీజేపీ రాజ్యసభ ఎంపీ సుశీల్ మోడీ స్పందించారు. 'పరువు నష్టం కేసులో సుప్రీంకోర్టు స్టే మాత్రమే విధించింది. అప్పీలు ఇప్పటికీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. రాహుల్ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరణ వల్ల కాంగ్రెస్‌పార్టీకి పెద్దగా లాభమేమీ ఉండదు.' అని అన్నారు. 'దేశ అత్యున్నత అత్యున్నత న్యాయస్థానం పరువు నష్టం కేసులో కొన్నాళ్లపాటు స్టే విధించింది. అయితే.. రాహుల్ గాంధీ తనను తాను నిర్దోషిగా ప్రకటించుకోవడం దురదృష్టకరం. ప్రజాస్వామ్యానికి అవమానకరం' అని కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ విమర్శించారు. లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణతో రాహుల్ గాంధీ తన ట్విట్టర్ బయోలో మార్పు చేశారు. ఇంతకాలం 'డిస్‌క్వాలిఫైడ్ ఎంపీ'గా ఉన్న స్థానంలో మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌గా మార్చుకున్నారు.

**శివసేన స్పందన..**

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని పునురుద్ధరించడంపై శివసేన(ఉద్ధవ్ వర్గం) స్వాగతించింది. 'దేశంలో స్వేచ్ఛ ప్రమాదంలో ఉంది. రాహుల్ గాంధీ తిరిగి లోక్‌సభకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. పరువునష్టం కేసులో సుప్రీంకోర్టు తీర్పు కేంద్ర ప్రభుత్వానికి గట్టి చెంపదెబ్బ లాంటిది.' అని శివసేన(ఉద్ధవ్ వర్గం) ఎంపీ అరవింద్ సావంత్ వ్యాఖ్యానించారు.



# మణిపూర్ హింస..

- **మహిళా మాజీ జడ్జీలతో కమిటీ ఏర్పాటు**
- **సుప్రీం ధర్మాసనం పలు కీలక సూచనలు**

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. బాధితులకు సహాయ, పునరావాస పర్యవేక్షణకు ముగ్గురు హైకోర్టు మహిళా మాజీ న్యాయమూర్తులతో కూడిన కమిటీని నియమించింది. జమ్మూ కశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గీతా మిత్తల్ నేతృత్వంలోని ఈ కమిటీలో జస్టిస్ (రిటైర్డ్) షాలినీ పీ జోషి, జస్టిస్ ఆశా మేనన్‌లు ఉంటారని పేర్కొంది. రాష్ట్రంలో చట్టబద్ధపాలనపై విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. మణిపూర్ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరై గతవారం సుప్రీం ధర్మాసనం కోరిన నివేదికలను అందించారు. ఈ క్రమంలో సుప్రీం ఆదేశాల మేరకు ఆ రాష్ట్ర డీజీపీ రాజీవ్ సింగ్ కూడా ధర్మాసనం ముందు హాజరయ్యారు. రాష్ట్రంలో హింస, వాటి నివారణకు ఇప్పటివరకు అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను సుప్రీం ధర్మాసనానికి వివరించారు. హింసాత్మక ఘటనల దర్యాప్తునకు జిల్లా ఎస్పీల నేతృత్వంలో ఎస్ఐటీలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**సుప్రీం ధర్మాసనం పలు కీలక సూచనలు...**

సుప్రీం ధర్మాసనం మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించిన కేసుల దర్యాప్తు, వాటి పర్యవేక్షణ కోసం పలు కీలక సూచనలు చేసింది. 'మణిపూర్ మహిళలపై జరిగిన అమానుష ఘటనలో నమోదైన 11 ఎఫ్ఐఆర్‌ల దర్యాప్తునకు సంబంధించి.. సీబీఐలోకి వివిధ రాష్ట్రాలకు చెందిన డిప్యూటీ ఎస్పీ స్థాయి ఐదుగురు అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకురావాలి. వీరంతా అక్కడి సీబీఐ అధికారుల పరిధిలోనే పనిచేయాలి. ఇలా సీబీఐ చేపట్టే దర్యాప్తు మొత్తం పర్యవేక్షణను మాజీ ఐపీఎస్ దత్తాత్రేయ పడ్‌సల్గీకర్ చూస్తారు. సీబీఐకి బదిలీ చేయని కేసులను 42 ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేస్తాయి. ఏడుగురు డీఐజీ ర్యాంక్ అధికారులు వీటన్నింటి దర్యాప్తులను పర్యవేక్షించాలి. వీరంతా మణిపూర్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారులే ఉండాలి' అని సుప్రీం కోర్టు పేర్కొంది. అయితే, మహిళలపై జరిగిన వేధింపులపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న 11 ఎఫ్ఆర్‌లు కాకుండా అదనంగా నమోదైతే.. వాటిని ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో జిల్లా స్థాయి సిట్‌లు దర్యాప్తు చేస్తాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబంలో విరబూసిన యువకెరటం

**మణుగూరు,విశాలభారతి:** ఆదివారం నాడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఐ ఫలితాలలో మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయతీ లో నివసిస్తున్న యువకుడు వెంపటి పవన్ ఎస్ ఐ గా సెలెక్ట్ అయ్యాడు, అతని తండ్రి వృత్తి రీత్యా టైలర్,బాంబే కాలని సెంటర్ లో రిమాండ్స్ టైలర్ గా గత 30 సం. లుగా టైలరింగ్ చేస్తూ ఎంతో కస్టపడి చదివించి ఈ రోజు తన కష్టానికి తగిన ఫలితం సాధించాడు. రెండో సంతానమైన పవన్ తన తల్లిదండ్రులు మరియు తన అన్న కష్టాన్ని వమ్ముచేయకుండా తనకుటుంబం పై తన కున్న ప్రేమ, నమ్మకం, బాధ్యతలు గుర్తెరిగి ఎంతో వినయం, ఓర్పు, పట్టుదలతో ఈ రోజు ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎస్ ఐ ఉద్యోగం సాధించి తన తల్లిదండ్రుల కలను సాకారం చేశాడు, అలాగే గ్రామంలోని యువతకు ఆదర్శమై స్ఫూర్తిని నింపిన ఎస్ ఐ వెంపటి పవన్ ని అతని కుటుంబాన్ని కూనవరం సర్పంచ్ ప్రసాద్ ఏనిక, ఎంపీటీసీలు గుడిపూడి కోటేశ్వరరావు, సమ్మక్క, తాటి సరితా, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం టి బీ జి కే ఎస్ మణుగూరు వైస్ ప్రెసిడెంట్ వూకంటి ప్రభాకర్ రావు, నవీన్ బాబుగారు మరియు పంచాయతీ పాలకవర్గం కూనవరం గ్రామపంచాయతీ ప్రజల అందరి తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.




# 'మూడేళ్లలో రూపురేఖలు మారిపోతాయి'



మొదటిపేజీ తరువాయి

చూసుకోవాలని కేటీఆర్ వెల్లడించారు. మరోవైపు చెత్తను వేరు చేసి.. విద్యుత్ ఉత్పత్తి చేసేలా డంప్ యార్డ్‌ల ఏర్పాటు ఉండాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఇందుకోసం వ్యవసాయానికి యోగ్యత లేని భూములను గుర్తించాలని.. అవసరమైతే క్వారీలను ఉపయోగించుకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దుండిగల్, ఖానాపూర్, ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌ల అంశంలో.. వారంలో పూర్తి నివేదిక సమర్పించాలని కేటీఆర్ వివరించారు. ఈ నేపథ్యంలోనే సీ అండ్ డీ ప్రైవేట్ డంప్ యార్డులపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను కేటీఆర్ ఆదేశించారు. ఇందుకోసం జోనల్ స్థాయిలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించాలని అన్నారు. పాతబస్తీ రోడ్లకు కేటాయించిన రూ.150కోట్లు వాడాలని పేర్కొన్నారు. మూసీ నదిపై 14 వంతెనలకు త్వరలో టెండర్లు చేపట్టాలని తెలిపారు. మూసీ ఒడ్డున ట్రామ్, నదిపై పైవంతెనల నిర్మాణం జరగాలని చెప్పారు. మూడేళ్లలో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాఠోడ్, శ్రీనివాస్ గౌడ్, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, జలమండలి ఎండీ దానకిశోర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# గద్దర్ ఆకాంక్షించిన ప్రజాస్వామిక తెలంగాణ ప్రయాణాన్ని కొనసాగిద్దాం

**డిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య**
**టివివి,డిటిఎఫ్,కెవిపిఎస్,టీఎస్ యూ ఆధ్వర్యంలో నివాళులు**



**నల్గొండ,విశాలభారతి:** గద్దర్ ఆకాంక్షించిన ప్రజాస్వామిక తెలంగాణ ప్రయాణాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ఉందని డిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున,విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు,టీఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి అన్నారు.ఈ సందర్భంగా గద్దర్ అకాల మరణంతో నల్లగొండ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద గద్దర్ చిత్ర పటం ముందు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన గళంతో ఉర్రూతలూగించి కోట్లాదిమంది ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రజా ఉద్యమ గొంతుక మూగబోవడం తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు. నాలుగు దశాబ్దాల పోరాట జీవితంలో ఏనాడు కూడా పాలకులకు తలవంచలేదన్నారు.గద్దర్ ఆడితే తెలంగాణ ఆడిందని,గద్దర్ పాడితే తెలంగాణ పాడిందని,గద్దర్ కదిలితే తెలంగాణ యావత్ సమాజం కదిలిందన్నారు. ఎంతోమంది కవులను కళాకారులను తయారు చేసి తెలంగాణ ఉద్యమానికి అందించిన గొప్ప యోధుడు గద్దర్ అన్నారు. సాంస్కృతిక విప్లవోద్యమానికి గద్దర్ చేసిన మార్గ నిర్దేశం విప్లవ పోరాటాలలో మైలురాయి అన్నారు. అజ్ఞాతంలో ఉన్నా,ప్రజాక్షేత్రంలో ఉన్నా నిరంతరం ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని, తన జీవిత ప్రయాణంలో ఏ సమస్య ఎదురైనా ఆ సమస్యను పాట రూపంలోకి మలిచి ప్రజా చైతన్యాన్ని కూడగట్టడంలో గద్దర్ దిట్ట అని తెలిపారు. రాజ్యం తుపాకితో కాల్చినా, హత్య చేయడానికి ప్రయత్నం చేసినా,సమాజంలో జరుగుతున్న ఆడపిల్లల హత్యల పైన,అత్యాచారాల పైన,దోపిడీ పీడల పైన గొంతు విప్పడంలో ఏనాడు వెనకంజ వేయలేదన్నారు.గద్దర్ హృదయం ఉద్యమాల హృదయముగా పేరు గాంచిందన్నారు.గద్దర్ పోరాట పటిమను,వారి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజల పై ఉంధన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖుర్షీద్ మీయా,పి.వెంకులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు కార్యదర్శి పెరుమాల వెంకటేశం, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రత్నయ్య,రిటైర్డ్ ప్రిన్సిపాల్ కాశయ్య, తెలంగాణ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, కత్తుల చందన్,సోహేల్,పలస యాదగిరి, డిటిఎఫ్ జిల్లా బాధ్యులు టి.వెంకటేశ్వర్లు,ఈద అంజయ్య,ఇమ్మడి జగతి,కె.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి ఆరు మొక్కలు

**వాజేడు,విశాలభారతి:** మలుగు జిల్లా వాజేడు మండలం అయ్యా వారి పేట గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ మడకం బెన్ని ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు నెంబర్స్ ఫీల్డ్ అసిస్టెంట్ అప్ శ్రీను పాల్గొన్నారు

## విషాదంలో.... విషాదం

**సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ గుండెపోటుతో మృతి**



**మరోవైపు గద్దర్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వచ్చిన ఉర్దూ పత్రిక సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ గుండెపోటుతో మృతి చెందారు. గద్దర్‌ను తరలిస్తున్న వాహనంలో ఆయన కూడా ఉన్నారు. ఒక్కసారిగా గుండెనొప్పితో కిందపడిపోయారు. పక్కన ఉన్నవారు ఆయనను ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.**



# గద్దర్ అకాల మరణం తాడిత పీడిత ప్రజలకు తీరని లోటు

- **ఎల్లంకి మహేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు**

**భువనగిరి,విశాలభారతి:** రాచరిక,ఫ్యూడల్ వ్యవస్థను నుండి ప్రజల్ని విముక్తి చేయడం కోసం తాను ప్రజలను చైతన్యపరిచి, కోడెలాగా లాంటి యువకుల్ని సాయుదుల్ని చేసి సాయుధ పోరాటానికి ఎంతో మంది యువకులు అడవు బాట పట్టి దొరలను, భూస్వాములను, దేశముపటేల్ పట్వారి వ్యవస్థలను తరిమికొట్టి విముక్తికి బాటలేసిన ఎంతోమంది అమరవీరుల గుర్తింపు గద్దర్ మరి అలాంటి గద్దర్ జనాలలో తన గొంతుతో ఎన్నో పాటలు పాడి ప్రజల్ని వారి హక్కుల కోసం ఉద్యమాల కోసం ఉద్యమించిన గొప్ప ప్రజాయుద్ధనౌక జననాట్యమండలి వ్యవస్థాపకులు గద్దర్ అన్న వారు మన మధ్య లేకపోవడం ఈ దేశంలో పీడిత తాడిత ప్రజలకు తీరని లోటు అని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కూడ తీవ్ర దిగ్భ్రాంతి గురి అయ్యారని అన్నారు గద్దర్ అంటే, తెలంగాణ అంటే గద్దర్ అంత గొప్ప ఉద్యమకారుడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ది కీలక పాత్ర ఎంతోమందిని సకల జన సమ్మెలో అడుగులు వేయించిన గొప్ప యోధుడు,ఈ దేశంలో గద్దర్ అంటే గొప్ప మహోన్నతుడని అని అన్నారు.




# చేనేత రంగంపై కేంద్రం జీరో జీఎస్టీ ప్రకటించాలి

- **రాష్ట్రం చేనేత బంధు ప్రవేశపెట్టాలి.**
- **చిక్కా దేవదాసు డిమాండ్.**

**ముషీరాబాద్,విశాల భారతి :** కేంద్రం చేనేత వస్త్ర ఉత్పత్తులు ముడి సరుకులపై తక్షణమే జీఎస్టీని పూర్తిగా తొలగించి చేనేత రంగాన్ని కాపాడాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు డిమాండ్ చేశారు.రాష్ట్రములో దళిత బంధువు తరహాలో చేనేత బంధు ప్రవేశపెట్టి తక్షణమే 10 లక్షలు రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ బందు పథకం చేనేత కార్మికులకు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు.సోమవారం బాగ్ లింగంపల్లి లోని చైతన్య వేదిక కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవాలు చేనేత వర్గాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కరోనా కష్టకాలములో చేనేత రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదరణ లేక చేనేత కార్మికులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యము అప్పులపాలై లాక్ డౌన్ సమయంలో దుర్భర నిస్సహాయ స్థితిలో ఆకలి చావులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు.చేనేతలకు ఎలక్షన్లలో హంగు ఆర్భాట ప్రచారం ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు తప్ప ప్రభుత్వాలు నోటితో చెప్పి నొసటితో వెక్కిరించే విధంగా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 1000 కోట్లు కేటాయించాలని, రాష్ట్రంలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి చేనేత కార్మికుడికి నెలకు 15వేల జీవన భృతి చెల్లించి చేనేతకు ప్రత్యేక పాలసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేతకు సంబంధించిన అన్ని రకాల పన్నులను పూర్తిగా తొలగించాలి చేనేతలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు, యాదాద్రి జిల్లా పద్మశాలి నాయకులు రచ్చ శ్రీనివాస్, చేనేత నాయకులు పులగం చక్రపాణి, పాసికంటి నాగమూర్తి,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# వనమాకు సుప్రీంకోర్టులో ఊరట..

మొదటిపేజీ తరువాయి

ఆశ్రయించారు. అనేక వాదనల అనంతరం గత నెల 25న వనమాను అనర్హుడిగా ప్రకటిస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. జలగం వెంకటరావును ఎమ్మెల్యేగా తీసుకోవాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తీర్పుపై స్టే కోరుతూ తొలుత హైకోర్టునే వనమా ఆశ్రయించగా.. న్యాయస్థానం నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించారు. విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. 2018 సార్వత్రిక ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా వనమా పోటీ చేయగా.. బీఆర్ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై 4 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. వనమా వెంకటేశ్వరావు ఎన్నికపై హైకోర్టు తీర్పు అనంతరం అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆయన తర్వాత రెండో స్థానంలో ఉన్న జలగం వెంకటరావును ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో వెంకటరావు అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శిని సైతం కలిసి తనతో కొత్తగూడెం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించాలని కోరారు. వనమా మాత్రం.. తీర్పును సవాల్ చేస్తూ మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టుకు వెళ్లడం కోసం తీర్పును తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. వనమా ఎన్నిక చెల్లదన్న తీర్పును నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరించింది.

# ఆటో డ్రైవర్లు, హోంగార్డులకు గుడ్ న్యూస్

- **ప్రమాద బీమా మరో ఏడాది పొడిగింపు**

**హైదరాబాద్‌విశాల భారతి:** ఆటో డ్రైవర్లు, హోంగార్డులు, వర్కింగ్ జర్నలిస్టులకు సామాజిక భద్రతా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది. రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తించేలా కార్మికశాఖ 2015 నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తూ వస్తోంది. ఇందుకయ్యే ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తోంది. సామాజిక భద్రతా పథకాన్ని ప్రతి ఏటా పొడిగిస్తున్నారు. 2023 ఆగస్టు 5వ తేదీతో పథకం గడువు ముగిసిన నేపథ్యంలో.. మరో ఏడాది పాటు పొడిగించారు. దీంతో 2024 ఆగస్టు 4వ తేదీ వరకు ఆటో డ్రైవర్లు, హోంగార్డులు, వర్కింగ్ జర్నలిస్టులకు సామాజిక భద్రతా పథకం వర్తించనుంది. ఈ మేరకు కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుమిదిని ఉత్తర్వులు జారీ చేశారు.



**అడ్డగూడూరు మండలం నూతన ప్రెస్ క్లబ్**

# కమిటీ ఎన్నిక

- **అధ్యక్షునిగా విశాలభారతి రిపోర్టర్ మందుల నరసింహ**

**అడ్డగూడూరు,విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షునిగా విశాలభారతి రిపోర్టర్ మందుల నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అడ్డగూడూరు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఉపాధ్యక్షులు బాలెంల పరిషరాములు నమస్తే హైదరాబాదు విలేకరి ప్రధాన కార్యదర్శిగా నోముల ఉపేందర్ అక్షర లీడర్ విలేకరి కోశాధికారిగా నీర్నేముల సందీప్ పృథ్వి విలేఖరి కార్యవర్గ సభ్యులుగా కృష్ణ నరేష్ సైదులు ఎన్నుకోవడం జరిగింది. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మందుల నరసింహ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రెస్ క్లబ్ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి నూతన ప్రెస్ క్లబ్ ను ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.



# రాజ్యాంగం ద్వారానే సమాన హక్కులు

- **తెలంగాణ తొలి మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య.**

**ఓయూ,విశాల భారతి:** భారతదేశంలో భారత రాజ్యాంగం ద్వారానే మనుషులందరికీ సమాన హక్కులు వచ్చాయని తెలంగాణ తొలి మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ను సమత మూర్తిగా అన్ని వర్గాల ప్రజలు కొనియాడుతున్నారని తెలిపారు. భారత రాజ్యాంగము అనుభవాలు భారత ప్రజల భవిష్యత్ అనే అంశంపై మూడు రోజులపాటు జరిగే నేషనల్ సెమినార్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ విశ్వవిద్యాలయాలు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అధ్యక్షతన సోమవారం డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో మొదటి రోజు ప్రారంభమైంది. ఈ సెమినార్ కు జస్టిస్ చంద్రయ్య హాజరై ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ ఎడిట్ చేసిన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం భారత రాజ్యాంగం ద్వారా పరిష్కరించవచ్చని అన్నారు. కానీ పాలకులకు చిత్తశుద్ధి లేని కారణంగా గత 75 సంవత్సరాలుగా భారత రాజ్యాంగం లక్ష్యాలు 10% కూడా నెరవేరకపోవడం వల్లనే దేశం వెనుకబడి ఉందన్నారు. సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ఎంత గొప్పదైన పాలకులు చెడ్డవారిగా తయారవుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ జి మల్లేశం, జిబి రెడ్డి, లా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నితిన్ మిశ్రమం హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 75 పరిశోధన పత్రాలు సమర్పించగా 55 పరిశోధన పత్రాలను పుస్తక రూపంలో ప్రచురించారు.



# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- అడిషనల్ ఎస్పీ**

**నెల్లికుదురు,విశాలభారతి:** నల్ల బెల్లం, ఇసుక, పీడీఎస్ బియ్యం, తదితర చట్ట వ్యతిరేక కఠిన కార్యక్రమాలకు, అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ చెన్నయ్య అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో 120 బస్తాలు బెల్లం సుమారు 60 క్వింటాళ్ల నల్ల బెల్లం 50 కేజీల పట్టిక మహేంద్ర వాహనం లో తీసుకెళ్తుండగా పట్టుకొని వాహనం సీజ్ చేసి, బాదావత్ భాస్కర్ అనే నిందితున్ని అరెస్ట్ చేసినట్లు, ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తొర్రూరు పరిధిలో 15 బస్తాల సుమారు ఏడుకొండల పై టీజీల నల్ల బెల్లం 25 కేజీల పట్టిక పట్టుకొని వాహనాన్ని సీజ్ చేశారన్నారు ఈ రెండు కలిపి పదవి సుమారు 11 లక్షల విలువగల అన్నారు. అనంతరం ఇట్టి సీజర్ లో పాల్గొన్న ఎస్సై క్రాంతి కిరణ్, కానిస్టేబుల్ యాకస్వామి, హోంగార్డు రఘు లను అభినందించి రివార్డులను అందజేశారు.



# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవిందర్**

**బయ్యారం,విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల లోని జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పలపాడు పాఠశాలలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయికరణ చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. అంతే కాదు శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలని డిమాండ్ చేశారు. సాధారణ ప్రజానీకం నుండి ప్రధాన మంత్రి మనవడి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యావిధానం పూర్తిస్థాయిలో అమలైనట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రేవంత్, ప్రకాష్, రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెరిగిన వేతనాలు ఎంఎంసి లబ్ధిదారులకు అమలు చేయాలి

**మణుగూరు,విశాలభారతి:** బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన వేతనాలు మంత్లీ మానిటరీ కాంపెన్సేషన్ (ఎంఎంసి) లబ్ధిదారులకు కూడా అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మణుగూరు ఏరియా ఎంఎంసి లబ్ధిదారులు ఏరియా ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ నేషనల్ కోల్ వేజెస్ అగ్రిమెంట్ ప్రకారం (ఎన్ సి డబ్ల్యూ ఏ) క్యాటగిరి 1 కు వర్తించే వేతనం ఎం ఎం సి లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని దీనికి సంబంధించి సర్కులర్ త్వరగతిన జారీ చేయాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని, చొరవ చూపాలని జాతీయ సంఘాల నాయకులను కోరారు, అలాగే సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ కాలం 61 సంవత్సరానికి పెంచిన నేపథ్యంలో ఎమ్మెల్సీ లబ్ధిదారులకు కూడా పెరిగిన సంవత్సరాన్ని వర్తింపజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ మంగీ లాల్,మేదర పద్మ, జి కౌసల్య, ఆర్ సావిత్రి, సిహెచ్ పద్మ, బి గౌరమ్మ, పి కోటమ్మ, కొరసా బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

- **వరద బాధిత కుటుంబాలకు నిత్యావరాల పంపిణీ**
- **వలస ఆదివాసి గ్రామంలో పర్యటించిన సూర్య**



**బూర్గంపాడు,విశాలభారతి:** పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం లో వలస ఆదివాసి గ్రామమైన రాజీవ్ గాంధీ నగర్ లో ఐటిడిఏ ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాత్కాలిక విద్యుత్ సరఫరాను అందించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి ధనసరి సూర్య అన్నారు. బూర్గంపాడులో సోమవారం పర్యటించి ఆదివాసుల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ వలస ఆదివాసి గ్రామమైన రాజీవ్ గాంధీ నగర్ లో దాదాపు వందకు పైగా గిరిజన కుటుంబాలు 20 సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్నారని కనీసం వారికి నేటికి ఆ గ్రామంలో విద్యుత్ సౌకర్యం రోడ్డు సౌకర్యం లేక గిరిజన సోదరులు నానా అవస్థలు పడుతున్నారు అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయని యెడల తానే స్వయంగా ఏర్పాటు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇక్కడ గిరిజన సోదరుల బిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులు రాజ భోగాలు అనుభవిస్తున్నారని అన్నారు.

# ఎదురెదురుగా బైకు లారీ ఢీ ..వ్యక్తి మృతి

**వలిగొండ,విశాలభారతి:** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని నాగారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. మృతుని కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం వారి తండ్రి అయిన కుంచర్ల అంజయ్య (58) రెండు సంవత్సరాల కిందట ప్రకాశం జిల్లా నుంచి వచ్చి వత్తిరీత్యా తాపీ మేస్త్రి గా పనిచేస్తున్నాడు. ఉదయం 6:30 కు గంటల ప్రాంతాన రోజు మాదిరిగానే తన బండి మీద నాగారం గ్రామంలో పనిచేయడానికి వెళుతుండగా వలిగొండ బ్రిడ్జి దాటగానే మూలమలుపు క్రాసింగ్ వద్ద ఎదురుగా రాజస్థాన్ నుంచి వస్తున్న లారీ ఢీకొట్టడంతో తలకు , మోకాలికి తీవ్ర గాయాల అవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాదులోని హాస్పిటల్ కు తరలించగా డాక్టర్లు మృతి చెందిన నిర్ధారించారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**మణుగూరు,విశాలభారతి:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సమితి సింగారంలోని పద్మశాలి సంఘం భవనంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి& మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం డా" సమ్మయ్య మాట్లాడుతూ, భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రధానమైన చిహ్నాలలో చేనేత రంగం ఒకటి. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ నూలు వడుకుతూ ఉద్యమానికి ఊపిరి పోశారు అన్నారు. స్వదేశీ ఉద్యమంలో కీలకపాత్ర పద్మశాలీలదే అయితే చేనేతలు మన దేశంలో ఎప్పటికీ ఎదగలేకపోతున్నారని, నిరాశకు గురవుతున్నారని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చేనేతలు సమాజానికి చేసిన సహకారాన్ని గుర్తించడానికి, ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన చేనేత దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. మన ఐక్యతతో మన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడి మన హక్కులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు మీద ఉన్నదని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ కోట శ్రీనివాస్, మహేశ్వరపు రమేష్, రుద్ర నాగరాజు, కొలిపాక ప్రభాకర్, తాడి సత్యనారాయణ, వెన్న వెంకట్రావు, తుమ్మ లక్ష్మీనారాయణ, పసునూటి రమేష్, చాడ శ్రీనివాస్, ఆమంచి ప్రసాద్, కానూరి శ్రీనివాస్, కుల బాంధువులు పాల్గొన్నారు.



# వ్యవసాయకార్మికులకు కనీస వేతనం పెంచాలి

**- బత్తుల వెంకటేశ్వర్లు**

**బూర్గంపాడు,విశాలభారతి:** వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,మండలంలో ముసలిమడుగు గ్రామంలో వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేసాన్ని నిర్వహించారు, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం ఇచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం 600 రూపాయలు రోజు కూలీ ఇవ్వాలని, బూర్గంపాడు తహసిల్దారు టాంటాం వేయించి కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.పెట్రోలు డీజిల్ 100 రూపాయలు దాటిందని,వంట గ్యాస్ 1250కి రేట్లు పెరిగాయని వ్యవసాయ కార్మికులకు మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలి రేట్లు పెంచాలని ఆయన కోరారు, వ్యవసాయ కార్మికుల కు సమగ్ర శాసనం చేసి కార్మికుల కు 5లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,5వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు,రైతు బంధు లాగా కూలీ బంధు ఇవ్వాలని లేబర్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఎస్.కె ఆబిద, గుంటక కృష్ణ ,ఎల్ఎల్తో బాలరాజు ,మనురు నాగేశ్వరావు, చిన్న వెంకన్న,మూల కోటమ్మ, లక్ష్మి ,నాగమణి, తిరుపతమ్మ, రాణి, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల బోధనే విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి

**-ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాము**

**పాలకుర్తి,విశాలభారతి:** పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.. మండల నోడల్ అధికారి నారబోయిన యాకయ్య అధ్యక్షతన జరుగుతున్న రెండు రోజుల ఉపాధ్యాయుల (ఇంగ్లిష్)శిక్షణా కార్యక్రమాన్ని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి రాము సందర్శించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఎంతో అనుభవం, శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని కోరారు. ప్రతీ ఉపాధ్యాయుడు కూడా విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా విద్య బోధన చేసినప్పుడే విద్యార్థికి మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి పూర్తి స్థాయిలో గుర్తుండే విధంగా విద్యా భోదన చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నందున విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయుల పైన మాత్రమే ఉందని తెలియజేశారు. డిసియిబి సెక్రెటరీ చంద్రబాబు, డిసియిబి అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇంచార్జ్ పోతుగంటి నర్సయ్య, తదితర ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది రమేశ్, కిషన్, నరేష్, అరుణ పాల్గొన్నారు.



# మహమ్మద్ అలీ కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సాయం

**- ఎలక్ట్రిషన్ వర్కర్స్ మండల అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్.**

**రామన్నపేట,విశాలభారతి:** రామన్నపేట మండల కేంద్రాన్ని చెందిన సీనియర్ ఎలక్ట్రీషియన్ ఎం. డి. మహమ్మద్ అలీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. అతని మృతికి సంతాపం తెలుపుతూ రామన్నపేట ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.35,000 వేల రూపాయలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ మాట్లడుతూ ప్రతి ఎలక్ట్రిషన్ కార్మికునికి యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యూనియన్ లో సభ్యత్వం తీసుకోవాలని దాంతో పాటుగా లేబర్ కార్డును పొందాలని సూచించారు. ప్రతి ఎలక్ట్రిసియన్ సభ్యులు ఇతరులకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా మహ్మదలి కుటుంబానికి సహాయ సహకారాలు అందించిన యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. డి. యూసఫ్, కోశాధికారి ఎండి జావిద్, గౌరవ సలహాదారులు పోనుగోటి లింగారావు, గౌరవ అధ్యక్షులు ఎండి జమ్మిరుద్దీన్, ఎలక్ట్రికల్ దుకాణ యజమానులు షేక్ ఖదీర్ పాషా, అబ్దుల్ వహీద్, మహమ్మద్ సోహెల్, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, సభ్యులు షేక్ ఫిరోజ్ పాషా, బాకురి శివ,అల్లా బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారి ర్యాలీ

**పాలకుర్తి, విశాలభారతి:** పాలకుర్తి మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు భారి ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ఇందులో పాల్గొన్న పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య మాట్లాడుతూ.. "జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలి. 50 సంవత్సరాలు పైబడిన పద్మశాలీలకు పెన్షన్ ఇవ్వాలి. రేపు 13న కోరుట్లలో పద్మశాలి యుద్ధ బేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ పద్మశాలి యువజన సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కులవృత్తులను ఆదుకోండి

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ పట్టణంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పద్మశాలి భవన్ లో చేనేత కార్మికులకు సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అన్ని కులవృత్తులను కాపాడుకుంటామని చెప్పే ప్రభుత్వం పద్మశాలి సోదరులు విస్మరించడం బాధాకరమని, పద్మశాలి సోదరులు ప్రస్తుతం మునుపెన్నడూలేని ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి, సీఎం కేసిఆర్, ఐటీ జౌళి శాఖ మినిస్టర్ కేటీఆర్, కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ లు, పద్మశాలి కులవృత్తుల వారికి పద్మశాలి బంధు ప్రకటించి చితికి పోతున్న చేనేత, నేత కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. సీనియర్ పద్మశాలి నాయకులు బషెట్టి, అనంతం,పండరి,నర్సింలు,జనార్ధన్, యువజన అధ్యక్షులు గుజ్జేటి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ గోస్కే శ్రీనివాస్, కోశాధికారి బాయిని శ్రీనివాస్ , సంఘం బాధ్యులు శివకుమార్, పండరి,అనిల్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ నౌక ఆఖరి యాత్ర




గద్దర్ అన్న ఇక్కడికి రావే... పాట కుదిరేటట్టు లేదు . నువ్వు వస్తే గజ్జెకు గానం తోడైతది అని సాయి అన్న పిలుస్తే నేను వస్తా తమ్మి నీకు తోడుగా అని గద్దర్ అన్న పయనమైనట్టున్నారు ..........





# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చిరుమర్తి
- ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పాలిట దేవుడు
- సీఎం కెసిఆర్ పాలనలో మార్కెట్లు బలోపేతం
- అరాచకాలు చేస్తే ఆదరిస్తారా మాజీ ఎమ్మెల్యే పై పరోక్ష వ్యాఖ్యలు.?
- నిమ్మ మార్కెట్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నకిరేకల్,విశాలభారతి:** రైతుల శ్రేయస్సే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని నిమ్మ మార్కెట్ లో రూ.3 కోట్లతో సీసీ రోడ్, కాంప్లెక్స్, పలు అభివృద్ధి పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు.రైతులకు రైతు బంధు, రైతు బీమా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ను కూడా సరఫరా చేసిన ఘనత సీఎం కెసిఆర్ కె దక్కిందన్నారు రైతులకు రూ.లక్ష లోపు రుణాలను మాపి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ 4సం.ల కాలంలో కల్యాణ లక్ష్మి రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు విద్యా, వైద్యం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు.ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నందున వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కాయమన్నారు.ఇండిపెండెట్ గా పోటీ చేస్తాం అని చెప్పుకునే నాయకులు దమ్ముంటే పోటీ చేయాలని అన్నారు. అరాచకాలు చేస్తే ప్రజలు ఆదరిస్తారా అని మాజీ ఎమ్మెల్యే పై పరోక్షంగా చలోక్తులు విసిరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు సోమ యాదగిరి, నడికుడి ఉమారాణి వెంకటేశ్వర్లు, చల్ల కృష్ణారెడ్డి నాయకులు బోయల్ల కిషోర్, నవీన్ రావు, మురారి శెట్టి ఉమారాణి, కృష్ణమూర్తి సామ శ్రీనివాస్ రెడ్డి సదానందం, కవిత వీరయ్య వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# ఓపిక పట్టండి రాబోయేది మన ప్రభుత్వమే

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**పాలేరు,విశాలభారతి:** మూడు నెలలు ఓపిక పట్టండి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండలంలో ఆయన పర్యటించారు. చేగమ్మ గ్రామానికి చేరుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీమల దారి రామయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బోలికొండ స్వరూప ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ముత్యాల గూడెం సర్పంచ్ బొల్లి కొండ శ్రీను తన నివాసంలో కలిసి యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంకెన శ్రీనివాస్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.ఆనాడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న వ్యక్తిని గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి జాయిన్ అయిన తర్వాత ఇదే గ్రామానికి వచ్చి మంకేన శ్రీనువాసు రావు, గ్రామ సర్పంచ్ బోలికొండ శ్రీనివాస్, కార్యకర్తలు బుజాలపై వేసుకొని గెలిపిస్తే కాంట్రాక్టుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులపై 307 కేసులు పెట్టి అనేక అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని విమర్శించారు. పదవులు, డబ్బు శాశ్వతం కాదని, అవి వస్తూ పోతూ ఉంటాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని అందుకే ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు.



# మండల ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- పి వై ఎల్ పి ఓ డబ్ల్యు డిమాండ్

**పాలేరు విశాలభారతి:** తిరుమలాయపాలెం మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న హాస్పటల్ ను సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసి కొన్ని సంవత్సరాల పూర్తవుతున్న సి.హెచ్.సి లు వైద్య అధికారుల ఇతర సిబ్బంది పోస్టులు వెంటనే భర్తీ చేయాలని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినేపల్లి లలిత, టి ఝాన్సీ, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ అన్నారు. జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సి.హెచ్.సి, సుబ్లేడు పి.హెచ్.సి లను డాక్టర్స్ తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వాన కాలంలో పారిశుధ్యం లోపించడంతో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వైద్య పారిశుధ్య శాఖల అధికారులు అప్రమత్తతో ఫాగింగ్, బ్లీచింగ్, చేయించాలని కోరారు. మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేసి గత కొన్ని సంవత్సరాల కాలం గడుస్తున్న హాస్పటల్లో డాక్టర్ పోస్టులు,వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్ తల తన్నే విధంగా ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ప్రజలకు సరిపడా మందులు ఉంచి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని ముందస్తుగా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజినీ, నాయకులు శ్రీకాంత్ నాగేశ్వరరావు, సైదులు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాగాయకుడు గద్దర్ కి లీఫ్ ఆర్టిస్ట్ చిత్ర నివాళి

**నారాయణఖేడ్,విశాలభారతి:** జనం గుండెల చప్పుడై గళం ఎత్తిన ప్రజా గాయకుడు గద్దర్ కు నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ జీ.శివకుమార్ సోమవారం గద్దర్ చిత్రాన్ని రావి ఆకుపై రూపొందించి చిత్ర పత్ర నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విప్లవ సాంస్కృతిక సేనాని గద్దర్ నిష్క్రమించడంతో పల్లె పాట మూగ పోయిందన్నారు.



# పుట్టిన బిడ్డ కు తల్లిపాలు అమృతం

**పాలేరు,విశాలభారతి:** తల్లి పాలు బిడ్డకి అమృతం తో సమానమని సకల పోషకాలు మిళితమైన తల్లి పాలు శిశువుకు ఆరోగ్యంగా పెరగడానికి దోహదపడతాయని మంగళి బండా తండా అంగన్వాడీ టీచర్ మంజుల అన్నారు. తిరుమలాయపాలెం మండలం మంగలి బండ తండా గ్రామం అంగన్వాడీ కేంద్రం లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని, పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయని అన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహ, అనుమానాలు వదిలి బిడ్డకు తల్లి పాలు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రేవతి, ఆశా కార్యకర్త పార్వతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# శాలిగౌరారం నూతన తహసీల్దార్ పాల్ సింగ్ ను సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

**శాలిగౌరారం,విశాలభారతి:** శాలిగౌరారం తహసీల్దార్ గా ఇటీవల భాద్యతలు స్వీకరించిన బి. పాల్ సింగ్ ను శాలిగౌరారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువా కప్పి మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు క్లబ్ అధ్యక్షులు మారం వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దునుక వెంకన్న, చామల మహేందర్ రెడ్డి ,నిమ్మల ఆంజనేయులు, రామదుగు వెంకట్రామ శర్మ,చిర్రబోయిన శ్రీనివాస్,దామెర్ల శ్రీనివాస్, మద్ది వెంకట రెడ్డి, చిత్తలూరి శ్రీనివాసులు జోగు శ్రీనివాసులు, నిమ్మల వీరాస్వామి ఉన్నారు.



# ఒక శకం ముగిసింది ఒక వీరుడు అస్తమించిండు

- గద్దర్ అన్న మరణం తీవ్రంగా కలచివేసింది
- పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట పట్టణంలోని పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా గాయకుడు గద్దర్ అన్న ఆకస్మిక మరణం నన్ను తీవ్రంగా కలిచివేసింది అన్నారు. గద్దర్ అన్న గొంగడి భుజాన వేసి, కాలికి గజ్జ కట్టి,చేతిలో కర్ర పట్టుకొని పాట పాడుతూ, ఆడుతుంటే రగిలిన చైతన్య జ్వాలలు తరతరాలకు స్ఫూర్తిదాయకం అవుతాయన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో గద్దరన్న పాత్ర అసామాన్యమైనదనీ, అయన మరణం పూడ్చలేని లోటు అన్నారు.గద్దర్ అన్న ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియచేస్తున్నాను అన్నారు.



# పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతం

**జఫర్ గడ్,విశాలభారతి:** తల్లి పాలు బిడ్డకి అమృతంతో సమానమని సకల పోషకాలు మిళితమైన తల్లి పాలు శిశువుకు ఆరోగ్యంగా పెరగడానికి దోహద పడతాయని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగారావు అన్నారు. జఫర్ గడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తల్లి మురిపాలు తప్పకుండా పిల్లలకు పట్టించడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లలో ఇచ్చే ప్రతి విటమిన్ ఫుడ్ క్రమం తప్పకుండా పిల్లలకు తినిపించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ అనిత, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదాయమార్గాలను సృష్టించుకోవాలి

**కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్**

**షాద్ నగర్ విశాలభారతి:** ఆదాయమార్గాలను సృష్టించుకొని, ఆర్థికవనరులను సమీకరించుకోవడం ద్వారా గ్రామపంచాయతీలను బలోపేతం చేసుకోవచ్చని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు.సోమవారం నియోజకవర్గ పరిధిలోని కేశంపేట మండలపరిధిలోని కొత్తపేట గ్రామంలో పశువుల, గొర్లమేకల, నాటు కోళ్ల సంతను ఎంపీపీ రవీందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు సొంతంగా ఆదాయ మార్గాలను అన్వేషించి, గ్రామాలని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలన్నారు. ప్రారంభోత్సవం రోజే నాలుగు లక్షల క్రయవిక్రయాలు జరగడం సంతోషదాయకమని, భవిష్యత్తులో ఆదర్శవంతమైన సంతగా రూపాంతరం చెందుతుందని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు యాదగిరిరావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ పంతులు, భూపాల్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, వార్డు సభ్యులు జగన్ రెడ్డి, కృష్ణ, దర్శన్, వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, మామిడి యాదయ్య గౌడ్, కుమార్ గౌడ్, బాలయ్య గౌడ్, విజయ్, చుక్క శీను, కారోబార్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధం ఒక గద్దర్ కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ నివాళి

- గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు
- కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతిని తెలియజేశారు



**శేరిలింగంపల్లివిశాలభారతి:** ప్రజా యుద్ధనౌక గద్దర్ అంతిమ యాత్రలో సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని, ప్రసాదించాలని, సంతాపాన్ని తెలియజేశారు. గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మహిపాల్ యాదవ్,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ దుర్గం శ్రీహరి గౌడ్, యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సౌందర్ రాజన్,దుర్గేష్, మందుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా గాయకుడు గద్దర్ అన్నకు ఘనమైన నివాళులు

**నడిగూడెం,విశాలభారతి:** ప్రజా యుద్ధనౌక ప్రజా తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా గాయకుడు గద్దర్ అన్న అకాల మృతి చెందటం బాధాకరమని హమాలి సంఘం మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఎ శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జానీ వెంకన్న తిరుపయ్య మహేష్ ముత్యాలు లక్ష్మయ్య హమాలీలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల పట్ల
# ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక వెంకట్ రెడ్డి**

**నడిగూడెం,విశాలభారతి:** 33 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం సోషనీయమని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలకా వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించి గ్రామంలో పారిశుద్ధ పనులకు ఆటంకాలు కలగకుండా చూడాలన్నారు .ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు చిమట నాగరాజు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్నల కలను నెరవేర్చాను

**కుటుంబంలో ముగ్గురు పోలీసులే**



**మునగాల,విశాలభారతి:** మండల పరిధిలో తాడ్వాయి గ్రామానికి చెందిన కందాల వెంకటేష్ టీఆర్ఎస్ఐ గా ఎంపికయ్యారు.చిన్న వయసులో ఎస్సైగా ఎంపిక కావడంతో గ్రామస్తులు అతన్ని అభినందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సేవ చేసేందుకు ఈ వృత్తిని ఎంచుకున్నట్లు వెంకటేష్ తెలిపారు. వెంకటేష్ సోదరులు ఇద్దరు సివిల్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు.ముగ్గురు కుమారులు పోలీసు ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు. వెంకటేష్ మాట్లాడుతూ చదువుకు పేద మధ్య తరగతి అనే భేదాలు లేకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలి. చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు ఏ ఆర్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యాను. వెంకటేష్ చిన్నతనం నుండి చదువులో ముందంజలో ఉంటూ నేడు ఈ విజయానికి దోహద పడింది. ఉపాధ్యాయులు సైతం వెంకటేష్ ను అభినందిస్తున్నారు.



# నేషనల్ లెవెల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్

**ధర్పల్లి,విశాలభారతి:** జెసిఐ నిజామాబాద్ స్ఫూర్తి ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ లెవెల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్పల్లి లో నిర్వహించడం జరిగింది. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రజియొద్దిన్ అస్లాం మాట్లాడుతూ...ఇలాంటి టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంచుకుంటారని ఆయన పేర్కన్నారు.అలాగే విద్యార్థుల అభ్యున్నతికి చాలా ఉపయోగపడతా యని జేసిఐ నిజామాబాద్ స్ఫూర్తి ప్రెసిడెంట్ లాబిశెట్టి మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రజియొద్దిన్ అస్లాం,లెక్చరర్లు లాబిశెట్టి మహేష్ , విఠల్, ప్రవీణ్,వరుణ్ కుమార్,పాల్గొన్నారు.



# ధర్పల్లి తాసిల్దార్ గా బి.మాలతి

**ధర్పల్లి,విశాలభారతి:** ధర్పల్లి మండల నూతన తాసిల్దార్ గా బి.మాలతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తాసిల్దార్ కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్, ఆర్ఐ రవి, జూనియర్ అసిస్టెంట్ నగేష్ సిబ్బంది, రాములు, జలంధర్, ఆదర్శ్ తదితరుల పాల్గొన్నారు.



# అక్రమ నల్ల బెల్లం పట్టివేత..

**తొర్రూరు విశాల భారతి:** నెల్లికుదురు, తొర్రూరు మండలాలలో అక్రమంగా గూడ్స్ మినీ వ్యాన్ ఇండికా కారు లో తరలిస్తున్న 68 క్వింటాల నల్ల బెల్లం 75 క్వింటాల పట్టిక సీజ్ చేసిన ఒకరిని అదుపులోకి తీసుకొని మీడియా ముందు ప్రవేశపెట్టిన మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ చెన్నయ్య తొర్రూర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు సీఐ సత్యనారాయణ బెల్లం పట్టుకున్న నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్ తొర్రూరు ఎస్సై జగదీష్ లకు రివార్డులు అందజేసిన అడిషనల్ ఎస్పీ చెన్నయ్య డీఎస్పీ వెంకటేశ్వర బాబు.

# వానలతో కండ్ల కలక

- వర్షా ల నేపథ్యంలో భారీగా పెరుగుతున్న (పింక్-ఐ) కేసులు
- వేగంగా వ్యాప్తి చెందుతున్న వైరస్
- ఆందోళన అవసరం లేదంటున్న వైద్యులు
- వైద్యుల సలహాలు, జాగ్రత్తలు తప్పనిసరి
- సకాలంలో చికిత్స తీసుకోవాలి
- నేత్ర వైద్య సహాయ నిపుణులు డాక్టర్ బైరి భరత్ కుమార్



**జఫర్‌గఢ్, విశాల భారతి :**

సర్వేంద్రియానం..నయనం ప్రధానం కళ్లు మనకు ప్రపంచాన్ని పరిచయం చేసే ప్రధాన జ్ఞానేంద్రియం. కళ్లను ఎంత జాగ్రత్తగా చూసుకుంటే అంత అద్భుతంగా ఈ ప్రపంచాన్ని ఆస్వాదించగలం. కంటికి ఏ చిన్న సమస్య వచ్చినా ఎర్రబడుతుంది. దుమ్ము ధూళి మాత్రమే కాదు ఇన్ఫెక్షన్ సోకినపుడూ కంటికి ఎన్నో ఇబ్బందులు వస్తాయి. ప్రస్తుత సీజన్లో వచ్చే కళ్ల కలక కూడా సమస్యలను తెచ్చిపెడుతోంది. ఇది అంటూ వ్యాధి ఇంట్లో ఒకరికి వస్తే అందరికీ వస్తుందని కంటి వైద్య నిపుణులు బైరి భరత్ కుమార్ చెబుతున్నారు.

**కంజెక్టివైటిస్ అంటే కళ్ల కలకే..:**

కంటి గుడ్డు చుట్టూ ఉండే తెల్లని పొర, కంటి రెప్పల వెనక ఉండే పొరను కంజెటైవా అంటారు. కళ్లు తెరచి ఉండటంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీళ్లు ఏదైనా ప్రభావం చూపించొచ్చు. దింతో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దానినే కళ్ల కలక అంటాం. ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియా, వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది..

**లక్షణాలు :-**

- కన్ను ఎరుపు లేదా గులాబీ రంగులోకి మారటం
- కంటి దురద, అధికంగా నీరు కారటం
- లైట్ల వెలుగును చూడలేకపోవటం
- జ్వరం,తేలిక పాటి గొంతు నొప్పి..

**వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల వల్లే..**

కండ్ల కలక వైరల్, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లు, పారాసైట్ల పీడనం అలర్జీల వల్ల వస్తుందని కంటి వైద్యులు (ఒప్టోమెట్రిస్ట్) బైరి భరత్ కుమార్ వివరించారు. ఆడేనో వైరస్ వంటి ఒక ప్రత్యేక వైరస్ల సమూహం తోనూ ఈ సమస్య వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు.ఇది అంటు వ్యాధి అని, వ్యాధి సోకి వ్యక్తి ఇతరులకు దూరంగా ఉంటూ తరుచూ చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. కండ్లను తాకవద్దని, వ్యక్తి గత వస్తువులను ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు.ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. 'పోలి క్యూలర్ కండ్ల కలక 2 రకాలు. అందులో ఒకటి ' ఫారింగో కంజ నిక్కీవల్ ఫీవర్ (పీసీఎఫ్)ఇది తేలికపాటి లక్షణాలు కలిగి ఉంటుంది. జలుబు లేదా శ్వాసకోశ సమస్యలు ఉన్న పిల్లలు, యువకులలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ప్రస్తుతం నమోదవుతున్న వాటిల్లో పీసీఎఫ్ కేసులే అధికం. రెండవది ఎపిడమిక్ కేరటో కంజక్టీవైటీస్ దీని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలుంటాయి.ఇది కంటి ముందు బాగాన్ని (కార్నియా)ను ప్రభావితం చేస్తుంది.దీర్ఘ కాలిక కంటి సమస్యలకు కారణమవుతుంది అని వివరించారు.

**కండ్ల కలక వస్తే ఇలా చేయాలి :**



వ్యాధి సోకిన వెంటనే వీలైనంత వరకు వైద్యుడిని సంప్రదించాలని కంటి వైద్యుడు (ఒప్టోమెట్రిస్ట్) బైరి భరత్ కుమార్ తెలిపారు. గోరువెచ్చటి కాపాడాలు, మెత్తబరిచే కంటి మందు చుక్కలు, మంట నుంచి ఉపశమనం పొందడానికి అనెల్జేసిక్స్ వాడ వచ్చని వెల్లడించారు. కాంటాక్ట్ లెన్స్ పెట్టుకోవడం, మెత్తని, చెమ్మగా ఉన్న తువ్వాలతో కంటి స్రావాన్ని సున్నితంగా శుభ్రపర్చాలని సూచించారు. ఇష్టానుసారంగా యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్ వాడొద్దని పేర్కొన్నారు. **- కంటి వైద్యుడు బైరి భరత్ కుమార్**



# అబద్ధాల అధికారపార్టీలకు ఇకకాలం చెల్లింది

- పేదల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రానుంది.
- మన అందరి కష్టాలు తీరనున్నాయి.
- టిపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.

**షాద్ నగర్ విశాలభారతి:** మోసపూరిత,అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి రైతులను, పేదలను, ఇబ్బంది పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇక కాలం చెల్లిందని, పేదల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రానుందని, ఇక మన అందరి కష్టాలు తీరనున్నాయని టిపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ కేశంపేట మండలపార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో మండలపరిధిలోని దత్తాయిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి వీర్లపల్లి శంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో వున్న నాయకులు, ప్రతిపక్ష నాయకులను స్వేచ్ఛగా బతుకనిస్తలేరని, స్వతంత్రంగా తిరుగనిస్తలేరని, పోలీసులను అడ్డుబెట్టుకొని ఇబ్బందులపాలు చేస్తున్నారన్నారు. ఎవరు అవునన్నా, కాదన్న అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, ఇక మనకష్టాలు తీరనున్నాయన్నాడు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, ఇబ్రహీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాసాని కాశయ్య గౌడ్ మృతి బాధాకరం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**నడిగూడెం విశాలభారతి:** కాసాని కాశయ్య గౌడ్ మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండలం లోని రత్నవరం గ్రామానికి చెందిన కాసాని వెంకటేశ్వర్లు సోదరుడు కాసాని కాశయ్య గుండెపోటుతో మరణించగా ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, వీరబాబు, రాజుల కృష్ణమూర్తి, రఘు, చింతల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హాఫీజ్ పెట్ డివిజన్ అభివృదే ప్రధాన ఎజెండా

- డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం
- వి.పూజిత,జగదీశ్వర్ గౌడ్.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హాఫీజ్ పేట్,మాదాపూర్ డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని సమస్యలపై వారు స్థానికులతో కలిసి కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు.ఈ మేరకు డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనే మాదాపూర్,హాఫీజ్ పెట్ డివిజన్లను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు.హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో స్థానిక ప్రజలతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వెంకట్ యాదవ్, నందు,అల్విన్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, నర్సింహ,శ్రీరాములు,శ్రీనివాస్,సుదేశ్ కుమార్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అన్న మరణం సామాజిక ఉద్యమాలకు తీరనిలోటు

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నడిగూడెం దున్న శ్రీనివాస్**



**నడిగూడెం,విశాలభారతి:** ప్రజా ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమానికి తన ఆటపాటలతో ఊపిరి పోసిన తెలంగాణ ప్రజల గుండెచప్పుడు ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న మరణం సామాజిక ఉద్యమాలకు తీరని లోటని నడిగూడెం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజా సమస్యలను తన ఏజెండగా మార్చుకొని తన ఆటపాటలనే ఆయుధంగా మలసి అనేక ప్రజా ఉద్యమాలకు ప్రాణం పోసిన ప్రజా ఉద్యమకారుడు గద్దర్ అన్న అన్నారు. అనేక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తన పాటలతో ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం కలిగించిన ప్రజా గాయకుడు అన్నారు. గద్దర్ అన్న వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి అన్నారు. ఆయన మరణం తెలంగాణ మేధావులకు ప్రజా కళాకారులకు, ప్రజా సంఘాలకు, సామాజిక ఉద్యమకారులకు, ప్రజలకు తీరని లోటన్నారు. గద్దర్ అన్న మరణించిన ఆయన రాసి పాడిన పాటలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.




# బిక్షటన చేస్తూ నిరసన వ్యక్తం చేసిన పారిశుధ్య కార్మికులు

- ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీను నాయక్.

**షాద్ నగర్ విశాలభారతి:** గత 33 రోజులుగా సమ్మెచేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూలత రాకపోవడంతో పారిశుధ్య కార్మికులు సమ్మెను ఉధృతం చేశారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలో బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం నుంచి అనేక పరిశుభ్రత అవార్డులు తీసుకోవడానికి కారణమయ్యారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం కనీసవేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వం ఇచ్చే వేతనం సరిపోక గ్రామాన్ని శుభ్రం చేస్తూ గ్రామాల్లో బిక్షాటన చేసి బతకాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రకటిస్తున్న జీతం ఏమాత్రం సరిపోవటం లేదని వెంటనే వారి 17 రకాల డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే రోజుల్లో ఎన్నికలలో బుద్ధిచెప్పడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక నాయకులు జంగయ్య, సరిత, జయరాం నాయక్, యాదమ్మ, పద్మమ్మ, మైసమ్మ, సురేష,భాగ్యమ్మ, కమలమ్మ, పుష్పమ్మ, ఈదమ్మ, లక్ష్మమ్మ, రాములు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ కు జోహార్లు



**జఫర్ గడ్, విశాలభారతి:** ప్రజా గాయకుడు సాంస్కృతిక యోధుడు గద్దర్ మృతికి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగారావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడి విఠల్ రావు గద్దర్ చిన్న నాటి నుండే కళల పట్ల ఆసక్తితో ఉండేవాడు.ఇంజనీరింగ్ చదువుకునే రోజుల్లో విప్లవోద్యమానికి ఆకర్షతులయి జానపద కళల్ని,గేయాల్ని ప్రజల్ని చైతన్య వంతం చేయడం కోసం ఇతర మిత్రలతో కలిసి విప్లవ రాజకీయాల్ని వినూత్న పద్ధతుల్లో బహుళ ప్రచారం గావించాడని ప్రజా కళల్ని,ప్రజా సంస్కృతిని జానపద కళల్ని అభివృద్ధి చేయడంలో ప్రజాపరం గావించడంలో గొప్పగా కృషి సాగించాడు. అంతిమంగా ఈ దేశ ప్రజల విముక్తి కోసం గోచి, గొంగడి ధరించి, కాలు కు గజ్జె కట్టి తనదయిన ప్రత్యేక ఆహార్యంతో ముద్రతో ప్రజల్లోకి వెళ్లి అసాధారణమైన కృషిని చేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రావు,ఉపసర్పంచ్ నంచర్ల లత యాదగిరి,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కవితమ్మ కదన బేరి

- టిఆర్ఎస్ వైభవం కొనసాగేలా స్పెషల్ ఫోకస్
- జిల్లాలో అన్ని సెగ్మెంట్లలో విక్టరీ స్కెచ్ లో నిమగ్నం
- విపక్షాలతో వార్ ప్లాన్

**అన్నదాతలు ప్రకటించిన ఈ చారిత్రక నైతిక విజయ ఫలితాలను విపక్షాలు మరోసారి అనైతికంగా, అడ్డదారిలో, దొడ్డి దారిలో, తెర వెనుక చేతులు కలిపి వృధా చేయకుండా ఉండడం కోసం నిరంతరం ప్రతిక్షణం అప్రమత్తంగా టిఆర్ఎస్ శ్రేణులు ఉండేలా ప్రత్యేక అప్రమత్త వ్యూహాలను సిద్ధం చేశారు. వాటిని 100% అమలు జరిగేలా కూడా కార్యాచరణ రూపొందించారు. కల్వకుంట్ల కవిత కవిత ఇప్పుడు ఇందూరు రాజకీయాల్లో తనకంటూ ఓ చెరగని ముద్ర వేసుకున్న లీడర్. ఎంపీగా ఆమె ఓటమి చెందినా ఏనాడూ ప్రజలను వదిలేది లేరు. తనెక్కడున్నా ఎవరికి అవసరమొచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చారు. ఆపద ఎలాంటిదైనా.. అత్యవసరం ఎప్పుడొచ్చినా అందరికీ గుర్తొచ్చేది ఆమె. అన్నపూర్ణగా అన్నదానం చేసి అందరి కడుపు నింపినా... పేద విద్యార్థులకు అండగా ఉండి ఉన్నత చదువులకు ఆసరాగా నిలిచి భరోసా నింపినా ఆమే.**



**నిజామాబాద్,విశాలభారతి:**

శాసనమండలి సభ్యురాలు, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎన్నికల కథన బేరి ఆల్రెడీ మోగించారా... జిల్లాలో ఐదింటి కి 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ విజయాన్ని మరోసారి ఆవిష్కృతం చేసే పనిలో నిమగ్నమయ్యారా.. ఆషామాషీగా కాకుండా విజయమే లక్ష్యంగా విక్టరీ స్కెచ్ సిద్ధం చేశారా అంటే... అవుననే చెప్పాలి. కొద్ది రోజులుగా కల్వకుంట్ల కవిత జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ పోస్టుమార్టం ప్రారంభించి లోటుపాట్లను సవరించి పార్టీకి మరోసారి తిరుగులేని విజయాన్ని అందించే విజయ యజ్ఞాన్ని మొదలుపెట్టారు. జిల్లాలోని ఒక్కో నియోజకవర్గము పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఇదివరకే బోధన్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై లోతైన సుదీర్ఘ సమీక్ష జరిపారు. లోటుపాట్లను గుర్తించి నష్ట నివారణ కు అవకాశమే లేకుండా చర్యలు చేపట్టారు. జిల్లాలో అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన ఇలాంటి సమీక్షలు నిర్వహిస్తూ టిఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నికల లోపే విన్నింగ్ ట్రాక్పై నిలబెట్టే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టనున్నారు. పూర్తి రెస్పాన్సిబిలిటీ తీసుకుని ఎన్నికల కథన బేరి ఆల్రెడీ మోగించారు. గత లోక్సభ ఎన్నికల్లో విపక్ష అభ్యర్థి అబద్ధాలే అస్త్రంగా రైతులను ప్రజలను మోసం చేసి గెలుపు మెట్ల వైపు అనైతిక అడుగులు వేస్తున్న కూడా నైతికతకే కట్టుబడి టిఆర్ఎస్ ఓటమిని ఎదుర్కొన్నది. ఈ ఓటమిని అనతి కాలంలోనే అన్నదాతలు ప్రజలు టిఆర్ఎస్ నైతిక గెలుపుగా గుర్తించారు.

అబద్ధాల హామీలతో గెలిచిన విపక్షాన్ని, గెలుపు అన్న మాటకే విలువ లేకుండా చేసిన చెవిలో పువ్వు బ్రాండ్ లీడర్ ను అబద్ధాల బాండ్ పేపర్ తో గెలిచిన లీడర్ వి అంటూ అన్నదాతలు అడుగడుగునా ఆగ్రహంతో ఉరిమి ఉరిమి తరిమి తరిమిన సంఘటనలు సినిమాల్లో అనైతిక అబద్ధాల అసత్యాల రాజకీయ నాయకులను ప్రజాక్షేత్రంలో తరిమికొట్టిన సన్నివేశాలను తలపించాయి. ఈ ప్రజాగ్రహ ఘట్టాలు టిఆర్ఎస్ ఓటమిని మంచి పై అబద్ధాలతో చెడు గెలిచిందని చాటి చెప్పాయి. దీంతో టిఆర్ఎస్కు లోక్సభ ఎన్నికలు జరిగిన అనతి కాలంలోనే నైతిక విజయాన్ని ప్రకటించారు అన్నదాతలు.

ఎందరో నాయకులను చూస్తూ వచ్చాం. కానీ ఇందూరుకు కవిత జనానికి దొరికిన ఓ వరం. సీఎం కూతురుగానే కాదు.. ఆమె సేవాతత్పరత, ప్రజలతో మమేకమయ్యే తీరు, మాటతీరు మనింటి ఆడపడచే అనిపించేలా ఉంటుంది. మన బాధలు అర్థం చేసుకుని వాటిని తీర్చే దయాగుణం కలిగి ఉంటుంది. ఢిల్లీ వెళ్లినా.. గల్లీలో తిరిగినా ఆమె ధ్యాసంతా నిజామాబాదే. ఇందూరు జిల్లాలో పార్టీ బలోపేతం, నాయకుల పనితీరు, ప్రజల కష్టసుఖాలు ఆమె నిరంతరం పరిశీలించే ప్రధాన అంశాలు. ఆమెకు ఎప్పటికప్పుడు ఈ విషయాలను తెలుసుకునే నెట్వర్కూ అదే స్థాయిల జిల్లాపై ఆమెది అప్పటి నుంచీ ప్రత్యేక ముద్రే. ఎక్కడైనా ఓ ఎమ్మెల్యేపై వ్యతిరేకత వచ్చినట్లు తెలిస్తే చాలు ఆమె అక్కడి జనంతో, నాయకులతో మేమకమవుతారు. పోస్టుమార్టం చేస్తారు. ఎమ్మెల్యే పనితీరునూ కడిగేస్తారు. పట్టింపులేని తనాన్నీ ప్రశ్నిస్తారు. నడవడిక మార్చుకో మంటారు ఏమాత్రం మొహమాటం లేకుండా. అందుకే ఆమె అంటే ఎమ్మెల్యేలకు భయంతో కూడిన గౌరవం. పార్టీని కాపాడుకోవడమే ఆమె ప్రధాన లక్ష్యం. పార్టీ అనే చెట్టుకిందే మనమంతా పచ్చగా బతుకుతున్నామని, మనతో పాటు ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామని నమ్మే కవిత.. నిజామాబాద్ జిల్లా పార్టీపై ప్రత్యేక అభిమానం, గౌరవం ఎప్పుడూ ప్రదర్శిస్తూ ఉంటారు. ఈ మధ్య ఎవరెవరో ఏమేమో ప్రచారాలు చేశారు. అక్కడ నుంచి పోటీ చేస్తారు..? ఇక్కడి నుంచి పోటీ చేస్తారు..? అంటూ. కానీ ఆమెకు ఒకటే లక్ష్యం. అన్ని సీట్లు టీఆరెస్ గెలుచుకోవాలి. ప్రతి పక్షాలు ధీటుగా సమాధానమివ్వాలి. అందులో తన పాత్ర గణనీయంగా ఉండాలి. అదే తన కర్తవ్యంగా ఆమె స్వీకరిస్తారు. అందు కోసం ఎంతటి శ్రమకైనా ఓరుస్తారు. మొన్నటి బోధన్ నియోజక వర్గ మీటింగులో దాదాపు ఆరుగంటల విరామం లేకుండా ఆమె రివ్యూ నిర్వహించడం ఆమెకున్న ఓపిక, కమిట్ మెంట్ కు నిదర్శమనే చెప్పాలి. వాస్తవంగా ఎవరికీ తెలియని విషమేమిటంటే... రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో రాని నిధులను జిల్లాకు ఆమె తెప్పించారు. ప్రధానంగా నగరాభివృద్ధిపై ఆమె ప్రత్యేక దృష్టి పెట్టారు. నిధులు రాబట్టడంలో కూడా ఆమెది గణనీయమైన పాత్రే. కానీ ఆమె అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఇంకా జరగలేదనే అంసతృప్తైతే ఉంది. అందుకే ఆమె ఇప్పుడు దీనిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. మాస్టర్ప్లాన్ అమలు, జిల్లాకు కొత్త కంపెనీలను తీసుకురావడం, యువతకు ఉపాధి, ఔటర్ రింగు రోడ్డు కోసం విశేషంగా కృషి చేయడం.. అది పూర్తయ్యే వరకు విశ్రమించకుండా వెంటపడటం, ప్రభుత్వంతో సమాలోచనలు చేయడం ఆమె నగరాభివృద్ధిపై చూపుతున్న నిబద్ధతకు నిలువుటద్దం. మెగా జాబ్మేళా పేరుతో ఐటీ హబ్లో దాదాపు 750 మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నారు ఆమె. ఇంకా మరిన్ని జాబ్మేళాలను నిర్వహించి మెట్రో నగరాల్లో ఇంట్రస్ట్ ఉన్నవారికి అక్కడ కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె భావిస్తున్నారు. ఆ దిశగా ఆమె ప్రయత్నాలు కూడా మొదలు పెట్టారు.

గతంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధి, అందుకోసం ఆమె పెట్టే ఎఫర్ట్స్, కమిట్ మెంట్ చూసి ఉండము. ఇప్పుడ చూడబోతున్నాం. ఇది ప్రతిపక్షాలకు అశనిపాతంలాగే తోస్తుంది. కానీ జనాలకు మరుపురాని పాలనను చరిత్రలో గుర్తుండిపోయేలా చేస్తుంది. ఆమె రాజకీయ జీవితం ఇందూరుతో విడదీయరాని అనుబంధాన్నే పెనవేసుకున్నది. ఆ అనుబంధం పేగుబంధంగా మారింది. ఆమె ఇందూరును ఓ రోల్మోడల్గా రాష్ట్రంలోనే నెంబర్వన్గా తీర్చిదిద్దే విషయంలో కంకణబద్ధులై ఉన్న విషయాన్ని ప్రజలు గుర్తించారు. ఇంకా నమ్మనివారు, విమర్శించే వాళ్లకూ ఆమె ముమ్ముందు చేపట్టబోయే డెవలప్మెంట్ కార్యక్రమాలు, ప్రత్యేక నిధుల కేటాయింపు.. స్మార్ట్సిటీగా తీర్చిదిద్దే క్రమమే సమాధానం కాబోతుంది.

ఇదే క్రమంలో జిల్లా కేంద్రం కీలకంగా ఉండాల్సిందేనని.. ఇక్కడ పార్టీ బలంగా ఉండడం ఎప్పుడైనా తప్పనిసరి అవసరమని భావించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో లోటుపాట్లు అనేవే ఉండకూడదని కృతనిశ్చయంతో కవిత ఉన్నారు. ఇక్కడ అభివృద్ధి పరంగా చిన్న కార్యక్రమం మొదలు భారీ కార్యక్రమాల వరకు అన్నీ కూడా సత్ఫలితాలను ఇచ్చే దిశగా విజయవంతం కావాల్సిందేనని కృతనిశ్చయంతో ఉన్నారు. ఇదే కృతనిశ్చయంతో ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని కొనసాగించనున్నారు. నిజామాబాద్ నగర అభివృద్ధిని ఓ రేంజ్ లో సుస్థిరం చేయాలని సంకల్పంతో ఇదివరకే ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో వేల కోట్లు ని ఇదివరకే ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో వేల కోట్లు నిధులు తెచ్చారు. ఇకపై నిజామాబాద్ నగరానికి చరిత్రలో నిలిచిపోయే లాంటి అభివృద్ధిని అందించే కీలక యోచనలు చేస్తున్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు..

- మంత్రి ఎర్రబెల్లికి అందచేసిన కేటీఆర్.
- కేటీఆర్ కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన మంత్రి దయాకర్ రావు.



**తొర్రూరు విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు సంబంధిత ఉత్తర్వులను హైదరాబాద్ లో ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కెటి రామారావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు అందచేశారు. గతంలో తొర్రూరులో జరిగిన బహిరంగ సభలో మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామీ మేరకు ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను తొర్రూరులోని పలు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవాలని కెటిఆర్ ఎర్రబెల్లికి చెప్పారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాటను నిలుపుకున్న కెటిఆర్ కి మంత్రి ఎర్రబెల్లి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కాగా, తొర్రూరు అభివృద్ధికి ఈ నిధులు మరింతగా తొడ్పడతాయని మంత్రి అన్నారు.



## రైతులకు కేసీఆర్ ఆపద్బాంధవుడు

- రైతులు అధైర్య పడవద్దు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం
- అధికారులు పంట నష్టం అంచనా వేయాలి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మోతె,విశాలభారతి:** ఇటీవలే వరదల కారణంగా కడగండ్ల పాలైన రైతులను ఆదుకుంటామని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మోతె మండలంలోని ఊర్లు గొండ, నర్సింహాపురం, తుమ్మగూడెం గ్రామాలలో వరదల కాలంగా నష్టపోయిన పంట పొలాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పంట పొలాల్లో రైతులను పరామర్శించి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులు అధైర్య పడవద్దని పంట నష్టపరిహారాన్ని తప్పకుండా అందిస్తామన్నారు. అధికారులకు పంట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు.

ఏకకాలంలో 19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తప్పకుండా సహాయం అందిస్తారని భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వరద ముప్పుకు గురి అయ్యే ప్రాంతాల రైతాంగానికి ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక ప్యాకేజీ ఇపించేందుకు కృషి చేస్తానన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతుకు బిఆర్ఎస్ ప్రభుత్వానికి పేగు బంధం ఉందన్నారు. సాధ్యమైనంత త్వరగా పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామారావు, తాసిల్దార్ ప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్య శాఖ అధికారులు, మండల పరిషత్ అధికారులు, మాజీ ఎంపీపి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మండల యువత అధ్యక్షులు పాషా, రామకోటి, మిక్కిలి నేని సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు కోటేష్, మల్సూర్, ఎంపీటీసీలు సంద్ర మధు, మద్ది మధుసూదన్ రెడ్డి, నగేష్, నాయకులు, గుల్ల శ్రీను, దేవయ్య, శేఖర్, కండక్టర్ వెంకన్న, నాగేశ్వరరావు, ప్రభంజన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తీజ్ ఉత్సవానికి హాజరైన ఝాన్సీ రెడ్డికి ఘనస్వాగతం...



**తొర్రూర్విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ మండలం దుబ్బ తండా లో తీజ్ పండుగ ఉత్సవంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సోమవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డికి తండా వాసులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఝాన్సీ రెడ్డి గిరిజనులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో గిరిజనులు సాంప్రదాయ దుస్తుల లో ఆటపాటలతో మమేకమై అన్న తమ్ముడు,అక్క,చెల్లి,చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా అందరూ లో కలిసిపోయి వారి కులదైవానికి కొబ్బరికాయ కొట్టి ఆశీర్వాదం తీసుకొని తండాలో నూతన ఉత్తేజాన్ని నింపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ ఉత్సంలో ఝాన్సీ రెడ్డి గిరిజన వేషధారణలో ఆకట్టుకున్నారు.



## ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఘన నివాళి

- పాటతో ఆయన అనుబంధం చిరస్మరణీయం
- గద్దర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

**కోదాడ,విశాలభారతి:**బండెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల పోతవు కొడకో నైజాము సర్కరోడా అంటూ... నైజాంకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన, నినదించిన, పాటతో తుటా పేల్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గద్దర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తన గళంతో దోపిడీ వర్గాల పై తన పాటలతో యుద్ధం చేసిన యోధుడు అని తాడిత, పీడిత ప్రజల పక్షాన నిలిచి వారి ప్రయోజనాల కోసం కడవరకు పోరాడిన ఘన చరిత్ర అని ఆయనకి విప్లవ జోహారులు అంటూ నినదించారు. నేటి తరం, జర్నలిస్టులు సైతం ఆయన ఆశయ సాధనకై కృషి చేయాలని, పేదల పక్షాన పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, పూర్ణచంద్రరావు మరికంటి లక్ష్మణ్, గంధం వెంకట నారాయణ, కుడుముల సైదులు, చింతలపాటి సురేష్, గోపాలకృష్ణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తంగేళ్లపల్లి లక్ష్మణ్, నజీర్, చీమ శేఖర్, హమూద్, మతంగి సైదులు సిరికొండ శ్రీను, శ్రీహరి, దినేష్ హరీష్, శీను, ఉపేందర్, రామకృష్ణ, జి లక్ష్మీనారాయణ, కొలిచలం నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- టియుఎస్
- గద్దర్ మరణం సమాజానికి తీరని శోఖాన్ని మిగిల్చింది
- అమరవీరుల స్థూపం వద్ద గద్దర్ కు ఘన నివాళులు

**మిర్యాలగూడ,విశాలభారతి:** ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ గద్దర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి (టియుఎస్) నాయకులు అన్నారు.అనారోగ్యంతో అకాల మృతి చెందిన కామ్రేడ్ గద్దర్ కు మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కామ్రేడ్ గద్దర్ ఒక పాటతో దోపిడీ దారుల కుల వివక్షతను రూపు మాపేందుకు గోసి గొంగడి వేసి తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేసిన ఘనుడు గద్దర్ అని, తన పాటల ఉంటాను సబ్బండ వర్ణాల కోసం గళంతో గొంతెత్తి చాటిన మహనీయుడని తెలిపారు. అనారోగ్యంతో ఆయన మరణించడంతో యావత్ తెలంగాణ సమాజం శోకసంద్రంలో మునిగిపోయిందని అంతటి మహనీయుడు ఈ తెలంగాణ సమాజంలో లేడని మనల్ని విడిచి వెళ్లిపోవడం చాలా బాధాకర విషయం అని తెలిపారు. భవిష్యత్తు తెలంగాణలో ఆయన పాటలను బావి విద్యార్థుల కోసం పాఠ్యాంశాలుగా చేర్చాలని సూచించారు. ఆయన ఆశ సాధన కోసం యువత కృషి చేయాలని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవి, ఒట్టేపు సుధీర్ కుమార్, పోలేపల్లి ఉదయ్ కుమార్, మంద రవి, కోటేష్,రమేష్, సురేష్, ప్రసాద్, నవీన్, విజయ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడు జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ

**మునగాల,విశాలభారతి:**మునగాల మండల కేంద్రానికి చెందిన ఉదయ్ ఇటీవల కాలం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఉదయ్ జన్మదిన సందర్భంగా తోటి మిత్రులు మోడల్ స్కూల్ లో నోట్ బుక్స్ మరియు ప్యాడ్లు ను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ స్నేహితుడు మరణించిన వారిని గుర్తుంచుకొని వారి జన్మదిన జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

అధ్యక్షుడిగా గుండెబోయిన సైదులు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల (3150) నూతనంగా ఏర్పడిన కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ ప్రమాణకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్ నూతన రోటరీ క్లబ్ ఆఫ్ లు పాల్గొని చిట్యాల అధ్యక్షుడిగా గుండెబోయిన సైదులు, ప్రధాన కార్యదర్శిగా మారగొని రమేష్, కోశాధికారిగా ఎడ్ల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొత్తూరు రాము, గాలి యాదగిరి, అడ్మినిస్ట్రేషన్ గడ్డం సత్తిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమ్మంపాటి నరసింహ, ట్రైనర్ గా, డైరెక్టర్ కమ్యూనిటీ సభ్యులుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రోటరీ క్లబ్ చైర్మన్ బుచ్చిరెడ్డి చిట్యాల యువకులకు క్రికెట్ కిట్ లని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు యువకులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

**కట్టంగూర్,విశాలభారతి:**కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను నేడు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేయనున్నట్లు కట్టంగూర్ జడ్పిటిసి తరాల బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు కట్టంగూర్ పట్టణంలోని రైతు వేదిక వద్దకి ఉదయం 10గం.ల వరకు చేరుకోవాలని సూచించారు.



# పొడుస్తున్న పొద్దు అస్తమించింది

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి

**పాలేరు,విశాలభారతి:** పొడుస్తున్న పొద్దు అస్తమించిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రం లో కళాకారులు నిర్వహించిన గద్దర్ సంతాప సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి పాల్గొన్నారు. అమరజీవి గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజల కోసమే అంకితం చేసి, ప్రజా యుద్ధ నౌకగా సామాజిక మార్పు కోసం పరితపించిన మహానుభావుడు, సమాజ మార్పు కోసం తన ప్రాణానికి ముప్పు ఉందని తెలిసినా, అనేక సందర్భాలలో గద్దరన్న మీద దాడులు జరిగినా వెనకడుగు వేయలేదన్నారు. ఈ జీవితం ప్రజలకె అంకితం అంటూ చివరి వరకు పోరాటం చేసిన గద్దరన్న ఆలోచనలు ఆశయాలు ఆయన తపన మనందరికీ మార్గదర్శకమని, ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుపోతు అవమానాలు లేని సమాజ నిర్మాణం కోసం అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, అంతిమంగా అందరం తలెత్తుకొని జీవించే సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యటమే మనం గద్దరన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ విజయవంతం చెయ్యండి





- లక్ష్యానికి అడుగు దూరంలోనే ఉన్నాం
- టీఎస్ సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్

**తిరుమలయపాలెం,విశాలభారతి:** ఉద్యోగ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్దీకరణకై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్.సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పిలుపునిచ్చారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణపై అసెంబ్లీలో సీఎం కే.చంద్రశేఖర రావు సానుకూల ప్రకటన చేయడంపై హర్షం వ్యక్తం చేసారు. సీపీఎస్ ను సీఎం కేసీఆర్ రద్దు చేస్తారని యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్, జిల్లా ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేసారు. ఇప్పుడు మనము లక్ష్యానికి అడుగు దూరంలోనే ఉన్నామన్నారు. ఆగస్ట్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తున్న కేంద్రం సీపీఎస్ విషయంలో ఎన్ని పీఠముడులు వేసినా విప్పగల సత్తా కేసిఆర్ కు ఉందన్నారు. దక్షిణాదిలో సీపీఎస్ రద్దుచేసే మొదటి రాష్ట్రం తెలంగాణ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల జిల్లా, మండల బాధ్యులు ముక్తకంఠంతో మాట్లాడుతూ.. పాతపెన్షన్ సాధనకై చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీగా తరలి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎల్.ఎన్ తిరుమలాయపాలెం నోడల్ ఆఫీసర్ జ్యోతి, టి.చంద్రశేఖర్ రావు(పీఆర్ టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు), సుదర్శన్ (పీఆర్ టియూ), ఉప్పలయ్య(యూటిఎఫ్), ప్రశాంత్, రవికిషోర్ (టీపీటీఎఫ్), అనిల్ కుమార్ (టీఆర్ టీఎఫ్), భాస్కర్ (ఎస్ టి యు), వీరబాబు, ఆనంద్, రమ, రుబీనా, హవీలా, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఉద్యోగానికి ఎంపికైన అనిత

**చిట్యాల,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ ఐ, కానిస్టేబుల్ ఫలితాల లో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం కు చెందిన సాగర్ల అనిత ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైంది. 2013 లో ఎంబీఏ పూర్తి చేసిన అనిత ఎస్ఐ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పట్టుదలతో చదివి 2018లో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఎల్.బి నగర్ మహిళా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నారు. భర్త చిర్రబోయిన వెంకన్న ప్రోత్సాహంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్.ఐ ఉద్యోగానికి ఎంపికైంది. అనితకి వివాహం జరి




# దొంగలను పట్టించిన సీసీ కెమెరాలు

- ఇద్దరు సెల్ ఫోన్ దొంగలను అరెస్ట్ చేసిన భద్రాచలం పోలీసులు
- లక్షన్నర రూపాయల విలువైన ఒక లాప్ టాప్ & 5 సెల్ ఫోన్లు రికవరీ

**భద్రాచలం,విశాలభారతి:** భద్రాచలం ఏఎస్పీ పరితోస్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం పట్టణ పరిసర ప్రాతాల లోని ఇండ్లలోసెల్ ఫోన్ ల దొంగతనాలు జరుగుతున్నాయని సమాచారంతో భద్రాచలం బస్ స్టాండ్ వద్ద తనిఖీలు చేయగా, భద్రాచలం పట్టణానికి చెందిన మైపా నవీన్ & చెంగల సాయికుమార్ లు పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగలను చాకచక్యంగా CC కెమెరా ల సహాయం తో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక లాప్ టాప్ & 5 సెల్ ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది. నిందితులను రిమాండ్ కు తరలించారు. అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్య సాధన దినోత్సవం

ప్రజా యుద్ధనౌక గద్దర్ కి నివాళులు

**భద్రాచలం,విశాలభారతి:** స్థానిక లంబాడి కాలనీ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవం మరియు ప్రజా యుద్ధనౌక గద్దర్ యాదిసభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం తెలంగాణ ఉద్యమ రథసారథి చల్లగుళ్ల నాగేశ్వరరావు, సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, ప్రజాపంద నాయకులు , మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, ఎంఎస్పి కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియర్ లు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ సాధన లో భాగంగా 2004 సంవత్సరంలో మంద కృష్ణ మాదిగ గుండె జబ్బు పిల్లల కోసం ఉద్యమం చేసి ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించాడని మందకృష్ణ మాదిగ ప్రజాఉద్యమాల ధ్వారా సమాజానికి ఎంతో మేలు చేకూరిందని, అదే విధంగా ప్రజాగాయకుడు గద్దర్ అసువులు బాసిన సందర్భంగా కన్నీటి నివాళులు అర్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర కీలకమైనదని, ఆయన లేని లోట్టు ఎవరు భర్తీ చేయలేరు అని ఆయన సోషలిస్ట్ సమాజ స్థాపన కోసం, ప్రజా విముక్తి కోసం, తన మాట పాటలతో చైతన్యం నింపి, ప్రజా ఉద్యమాన్ని రగిలించిన రగల్ జెండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరు గద్దర్ల ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మదర్ తెరిసా కరస్పాండెంట్ రమణ తోట మల్ల, నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, సతీష్,ఎంఎంఎస్ నాయకులు, మేకల లత తెల్లం సమ్మక్క చిప్పనపల్లి సమత తదితరులు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకోకపోతే తాటతీస్తాం

- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి.



**భద్రాచలం,విశాలభారతి:** ఆగస్టు 6న హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని లంబాడి సంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ముట్టడించారు. ఆ సందర్భంగా పోలీసు యంత్రాంగం వారిని అడ్డుకొని అరెస్టు చేసి తరలిస్తుండగా లంబాడి సంఘాల జేఏసీ నాయకులు ఆదివాసిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి అయిన విధానం కాదని ఆదివాసి సంక్షేమ పరిషత్తు రాష్ట్ర మహిళా అధ్యక్షులు కుంజా రమాదేవి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి సంఘ నాయకులు సోయం బాబూరావు పైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తూ సోయం బాబూరావుని ఉరితీయాలని అనడం ఉగ్రవాద చర్యగా భావించాలని అన్నారు. ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం రిజర్వేషన్లు ఉద్యోగాల కల్పన భూ రక్షణ చట్టాల రక్షణకు అదే విధంగా ఆదివాసీల హక్కులకు భంగం వాటిలో విధంగా ఇతర కులాలను ఆదివాసీ జాబితాలో చేర్చడం వలన ఆదివాసీల అస్తిత్వం దెబ్బతింటుందని ఆదివాసి మనుగడకు ప్రమాదమని భావించిన ఆదివాసీ నాయకుల్లో ఒకరైన సోయం బాబురావు తమ వానిని వినిపిస్తుంటే లంబాడి జేఏసీ నాయకులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు సోయం బాబురావుని ఉరితీయాలని అనడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆమె తెలిపారు. ఆదివాసి తెగల్లో అభివృద్ధి చెందిన లంబాడలను తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆదివాసీల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లంబాడీ జేఏసీ ఉగ్రవాద చర్యలను ప్రభుత్వం ఎండగట్టాలని వెంటనే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి
- గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన యస్.పి అపూర్వ రావు

**నల్లగొండ,విశాలభారతి:** చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యస్.పి అపూర్వరావు ఐపీఎస్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదు దారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# వీరన్న యువసైన్యం ఆర్థిక చేయుత

**తిరుమలయపాలెం,విశాల భారతి:** ఇటీవల కాలంలో జల్లేపల్లి గ్రామానికి చెందిన ఈడ బోయిన నాగేశ్వరరావుశిరీష దంపతుల కుమారుడు మృతి చెందాడు.బాధలో ఉన్న ఆ కుటుంబానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, సోమవారం వీరన్న యువసైన్యం యూత్ తరపున 14వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్, యువ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే జాతీయ జెండా



**తిరుమలయపాలెం,విశాలభారతి:** అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్ట్ ఆఫీస్ లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. రవికుమార్ తెలిపారు. జాతీయ జెండా కావలసిన వారు పోస్టాఫిస్ కు వెళ్ళి రూ.25 చెల్లించి జెండాను పొందవచ్చని అన్నారు. డబ్ల్యూ.డబ్ల్యూ. ఈ పోస్ట్ ఆఫీస్. గౌట్.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఆగస్టు 12వరకు ఆన్లైన్లో బుకింగ్ చేసుకోవచ్చనారు. ఆన్లైన్ లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్ట్ మాన్ జెండాను ఇంటివద్దనే డెలివరి చేస్తారని తెలియచేశారు.ఈ అవకాశన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజానీకం వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

# ట్రాక్టర్ ని ఢీకొన్న బైక్ యువకుని మృతి





**గరిడేపల్లి,విశాలభారతి:** ట్రాక్టర్ ని బైక్ ఢీ కొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామ పరిధిలో జరిగింది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన కారుకోళ్ల రాము(28) ఆదివారం రాత్రి సమయంలో తన బైకు పై హుజూర్ నగర్ నుండి గరిడేపల్లి వైపు వస్తుండగా కీతవారి గూడెం గ్రామ శివారులో ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్ ను ఆజాగ్రత్త గా, ఆకస్మాత్తుగా రోడ్ పైకి రావడంతో మృతుడు తన యొక్క బైకు ను ట్రాక్టర్ కు టక్కర్ ఇచ్చాడు. దీంతో మృతుని తలకు బలమైన దెబ్బ తగిలి మరణించడం జరిగింది. మృతునికి భార్య, ఒక కుమారుడు(9నెలల) కలరు.మృతుని భార్య ప్రత్యష పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.



- అపూర్వ బదిరుల పాఠశాలలో అన్నదానం
- రంగు ముత్యం రాజు

**సూర్యాపేట,విశాలభారతి:** చిన్నారుల జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహిస్తుంటే చిన్నతనంలోనే వారిలో సేవా గుణం ఏర్పడే అవకాశం ఉంటుందని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జిల్లా అధ్యక్షుడు రంగు ముత్యంరాజు గురు స్వామి ,జిల్లా కార్యదర్శి భూపతి శ్రీనివాస్ స్వామిలు అన్నారు. అయ్యప్ప స్వామి భక్తుడు ఎం గిరి గౌడ్ సరళ ల కుమారుడు వేదన్స్ జన్మదినోత్సవం సందర్భంగా అపూర్వ దివ్యంగుల ఆశ్రమ పాఠశాలలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ల ద్వారా నిర్వహించే ఆశ్రమాలలో జన్మదినోత్సవం ను పురస్కరించుకుని అన్నదానం నిర్వహిచడం ఆనందంగా ఉందన్నారు. అయ్యప్ప స్వామి ఆశీసులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభజాతీయ కార్యదర్శి వంకాయలపాటి శంకర్ స్వామి ,జిల్లా కార్యదర్శి భూపతి శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు గుండేటి లక్ష్మణ్ స్వామి మహిళ కమిటీ సభ్యులు రంగు స్వాతి పాఠశాల నిర్వహకురాలు దేవులపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు.



# రైతులు కూరగాయల సాగు మీద దృష్టి పెట్టాలి

కెవికె సీనియర్ శాస్త్రవేత్త బి.లవ కుమార్

**గరిడేపల్లి,విశాలభారతి:** రైతులు కూరగాయల సాగు మీద దృష్టి పెట్టాలని కెవికే సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రం లో సూర్యాపేట జిల్లా లోని షెడ్యూల్డ్ కులాల రైతులకు షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా ప్రో ట్రేలలో పెంచిన నాణ్యమైన కూరగాయల నారు టమాట, వంగ మరియు మిరప నారు మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కూరగాయల సాగు వలన అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు. రైతులు వరి సాగు తో పాటు అనువైన భూమి కల వారు కొద్ది స్థలంలో కూరగాయల సాగు చేపట్టడానికి దృష్టి పెట్టాలి అని తెలిపారు.టమాట, వంగ,మిరప పంట సాగు విధానం లో పోషక, తెగుళ్ల పురుగుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె ఉద్యానవన శాస్త్రవేత్త సిహెచ్ నరేష్, సిబ్బంది కృష్ణ, శ్రీను, సతీష్ మరియు ఆత్మకూరు ఎస్ మండలము పతర్లపహడ్, ఇస్తలపురం, కోటపహడ్ రైతులు చెరుకు ఇంద్ర, వెలుగు మల్లయ్య, కొమ్మల జనయ్య, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైగా అర్హత సాధించిన వినయ్‌ని సన్మానించిన గ్రామస్తులు



**పాలకుర్తి, విశాలభారతి:** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన కూస హైమ మల్లయ్య దంపతుల కుమారుడు కూస వినయ్ ఆదివారం వెలువడిన ఫలితాల్లో ఎస్సైగా అర్హత సాధించాడు. దీంతో కూస వినయ్‌ని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిరు సోమన్న, మాజీ సర్పంచ్ కోమరోజు సోమన్న, నాయకులు వెంకటేశ్వర్లు మదార్, అశోక్, రవి, బాబురావు, అనిల్, కొమురయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- తుది గడువు ఆగస్టు 10
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలోని సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గృహలక్ష్మి పథకం వివరాలు ఆయన మీడియాకు వెల్లడించారు. సొంత స్థలం ఉండి గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారులందరూ ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం రూ.3,00,000/ అందించబడుతుందని తెలిపారు. తెలంగాణ గృహలక్ష్మి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం రూ.3,00,000/ ఇంటి నిర్మాణానికి 3 వాయిదాల ద్వారా అందించబడుతుందని చెప్పారు. రూ. 1,00,000/ బేస్మెంట్ లెవెల్ స్టేజ్ వద్ద,
రూ.రూఫ్ లేడ్ స్టేజ్ వద్ద రూ.1,00,000/,
రూ.1,00,000/ పూర్తి దశలో అందించబడుతుందని వివరించారు.

తెలంగాణ గృహ లక్ష్మి పథకం కింద సొంత భూమి ఉన్న వ్యక్తులు మాత్రమే ఆర్థిక సహాయానికి అర్హులని, తెలంగాణ గృహ లక్ష్మి పథకం కింద మంజూరైన ఇళ్లన్నీ మహిళలు లేదా వితంతువుల పేరిట ఉంటాయని చెప్పారు. బ్యాంకు ఖాతా మహిళా లబ్ధిదారుని పేరు మీద ఉండాలి, తెలంగాణ గృహ లక్ష్మి పథకం కింద జన్ ధన్ ఖాతా చెల్లుబాటు అయ్యే బ్యాంక్ ఖాతాగా పరిగణించబడదన్నారు. దరఖాస్తుదారు తెలంగాణలో శాశ్వత నివాసి అయి ఉండాలి, దరఖాస్తుదారు వివాహిత మహిళలు లేదా వితంతువు అయి ఉండాలన్నారు. గృహ లక్ష్మి పథకం కింద ఇంటికి ఆర్థిక సహాయం ప్రయోజనం పొందడానికి లబ్ధిదారుడి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, బ్యాంక్ ఖాతా వివరాలు, మొబైల్ నంబర్ అవసరమని చెప్పారు. తెలంగాణ గృహ లక్ష్మి పథకం యొక్క దరఖాస్తు ఫారమ్ గ్రామ సభ, మండల కార్యాలయం, గ్రామ పంచాయితీ, మున్సిపల్ కార్పొరేషన్, కార్యాలయాలలో ఉచితంగా లభిస్తుందన్నారు. దరఖాస్తు ఫారమ్‌తో పాటు అవసరమైన అన్ని పత్రాలను సేకరించిన అదే కార్యాలయాలలో సమర్పించాలని సూచించారు.

దరఖాస్తు ఫారం మరియు పత్రాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తారని, వెరిఫికేషన్ తర్వాత తెలంగాణ గృహ లక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం 3 దశల్లో లబ్ధిదారుని ఇచ్చిన బ్యాంకు ఖాతాలో బదిలీ చేయబడుతుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.





# కొనసాగుతున్న కాంగ్రెస్ దళిత బంధు నిరసన

- కిష్టారెడ్డి పేటలో రాస్తారోకో, సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం
- పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధువు నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం అమీన్ పూర్ మండలంలో అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకం ఇవ్వాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అమీన్ పూర్ మండల ప్రెసిడెంట్ అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్ పూర్ మండల కేంద్రంలో ఉన్న 393 కుటుంబాలకు దళిత బంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మండలంలో 393 కుటుంబాలు ఉంటే బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుచరులకు చెందిన 48 మందికి మాత్రమే దళిత బంధు ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ వడ్డె కృష్ణ, నర్సింగ్ రావు, సుధాకర్ గౌడ్, ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, జనరల్ సెక్రెటరీ సెక్రటరీ దేవదానం జయ శ్రీనివాస్ కే రాజు ట్రెజరర్ లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు వీరారెడ్డి, శ్యామ్ రావు, ఎంపీటీసీలు, గోవర్ధన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, ట్రెజరర్ పట్నం శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, క్రిష్ణ రెడ్డి, లక్ష్మణ్, బొల్లారం మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా మైనారిటీ చైర్మెన్ హబీబ్ జానీ, పటాన్ చెరు ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, మున్సిపాలిటీ నాయకులు మన్నె రవీందర్, సుధాకర్, ఎండీ సలీమ్, మహేష్, రమేష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు సాయి, శ్రీకాంత్ యాదవ్, ఆనంద్, అనిల్, ప్రభాకర్, అమీన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కె. ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.






# గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- మాల యువసేన రాష్ట్ర కార్యదర్శి బాబురావు
- గద్దర్ కు నేతల ఘన నివాళి

**పటాన్ చెరు, విశాలభారతి:** తెలంగాణలో ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ మాల యువసేన రాష్ట్ర కార్యదర్శి గాలి బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు మాజీ ఎమ్మెల్యే కే. సత్యనారాయణ, రుద్రారం శంకర్, మెట్టు శ్రీధర్, తదితరులు నివాళులర్పించారు. వివిధ ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. తన మాట, పాట ద్వారా కాళ్లకు గజ్జ కట్టి ప్రజలను చైతన్యపరిచారని, తన చివరి శ్వాస వరకు ప్రజల కోసం, ప్రజాఉద్యమాలకొసమే తన జీవితాన్ని అంకితం చేసారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బలవంత్, నరసింహా రెడ్డి, రాజు, పాపరాజు, అశోక్, మహేష్, జంఘయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గద్దర్ మరణం తెలంగాణకు తీరని లోటు

కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరువిశాలభారతి:** ప్రజాగాయకుడుగద్దర్ మరణం తెలంగాణకు తీరని లోటని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో గద్దర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాటలతో, మాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ వీరుడని కొనియాడారు. ఆయన సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీ మహేష్, రమేష్ యాదవ్, నాయకులు కె శ్రీనివాస్, రవీందర్, ప్రకాష్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, విజయ్, మల్లేష్, భిక్షపతి, సతీష్, రాములు, క్రిష్ణ, శర్మ, తదితరులు పాల్గొన్నారు.



- ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాలు ఏర్పాటు
- ప్రారంభించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి :** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ ఔట్ పోస్ట్ వద్ద ఉన్న ముస్లిం స్మశానవాటికలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. లైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందికరంగా ఉందంటూ స్థానిక ముస్లింలు కార్పొరేటర్ పుష్పకు తెలిపారు. వారి కోరిక మేరకు సుమారు 7 లక్షల రూపాయలతో విద్యుత్ దీపాలు స్ట్రీట్ పోలీస్, స్ట్రీట్ లైట్స్ ను ఏర్పాటు చేశారు. సోమవారం స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వాటిని ప్రారంభించారు. కార్యక్రమంలో అబ్దుల్ ఘనీ, అబ్దుల్ గఫార్, రఫీక్, అలీబాబా, రెహ్మాన్, చాంద్, అక్బర్, ఖలీమ్, సీఎం మల్లేష్, రవీందర్, యూసుఫ్, సాబీర్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి..**



రామచంద్రపురం డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ గురుగడ్డ పుష్ప నాగేష్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. శేరిలింగంపల్లిలోని వెస్ట్ జోన్ జోనల్ కమీషనర్ కార్యాలయంలో జెడ్సి శ్రీనివాస్ రెడ్డిని సోమవారం కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ లో ఉన్న బాలవిహార్ పార్క్ అభివృద్ధికి, హిందూ శ్మశానవాటిక అభివృద్ధి, దోబీ ఘాట్ కొసం, సీసీ రోడ్లకు నిధులు మంజూరు చెయ్యాలని కోరారు. తన విన్నపాన్ని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ పుష్ప నాగేష్ తెలిపారు.



# యువత స్వయం శక్తితో ఎదగాలి

బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరువిశాలభారతి:** యువత స్వయం శక్తితో ఎదగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని నాగార్జున కాలనీలో రాఘవేంద్ర అనే యువకునికి ఉపాధి పొందేందుకు నీలం మధు ఐరన్ షాప్ కోసం సామాగ్రిని అందజేశారు. సోమవారం ఆయన దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ కాళ్ళపై నిలబడేలా స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని కోరారు. తాను ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించేలా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. వెంకటేష్, మురళీ, శ్రీనివాస్, విష్ణు, అశ్రఫ్, శ్రీను, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి
- కాలనీలలో మొక్కల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మక్కలు నాటాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురగారెడ్డి అన్నారు. 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం, నరేంద్ర కాలనీ, సీత లేఔట్, బీరంగూడలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డితో కలిసి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండు రంగా రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటడం అత్యంత అవసరమని చెప్పారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, చంద్రకళ గోపాల్, ఎడ్ల రమేష్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నూతనకల్,విశాలభారతి:** గత 33 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూర్యాపేట దంతాలపల్లి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న ధర్నాకి సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి కార్మికులకు మద్దతు తెలియజేసి మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బొజ్జ శ్రీనివాస్ ,ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పోలేపాక శ్రీనివాస్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం , గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా నాయకులు నకిరేకంటి సంబయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం రాస్తారోకో చేస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.



# తెలంగాణ చరిత్రలో గద్దర్ చిరస్థాయి..

- తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్..

**హైదరాబాద్ విశాల భారతి:** తెలంగాణ చరిత్రలో గద్దర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ పార్థివ దేహానికి జిల్లా కార్యవర్గంతో కలిసి ముజీబ్ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గద్దర్ తో కలిసి చేసిన తెలంగాణ ఉద్యమాలను గుర్చి చేసుకుంటూ కన్నీటి పర్యాంతం అయ్యాడు. జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, కె.ఆర్ రాజ్ కుమార్, కుర్రాడు శ్రీనివాస్ శంకర్ పాల్గొన్నారు.



# ప్రజా గాయకుడు గద్దర్ కు నివాళి..

టీ.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్..

**హైదరాబాద్, విశాల భారతి:** ప్రజా గాయకుడు కవి, రచయిత గద్దర్(గుమ్మడి విఠల్ రావు) పార్థివ దేహానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమానికి ఆట పాట గద్దర్ దేనని కొనియాడారు. సమ సమాజం నిర్మాణం కోసం అహర్నిశలు తపిస్తూ..ప్రజా యుద్ధ నౌకగా చివరి శ్వాస వరకు పోరాడిన ఆయన మరణం విచారకరమన్నారు. పీడిత వర్గాలు చైతన్య వంతులుగా అవడానికి కాలికి గజ్జె కట్టి ,భుజాన గొంగడి తో యావత్తు ప్రజాన్ని ,తెలంగాణ రాష్ట్రసాధనలో ఆయన గొంతుతో ఉద్యమాన్ని ఉధృతం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారి పాత్ర కీలకమన్నారు. పేద ప్రజల హక్కుల సాధనకు చివరి శ్వాస వరకు పోరాడిన గద్దరన్న మరణం ఆ వర్గాలకు తీరని లోటన్నారు. తెలంగాణ ప్రజల గోస, యాస, ధిక్కార అస్తిత్వాన్ని తన వాణితో ప్రస్ఫుటంగా ప్రపంచానికి వినిపించిన విప్లవ కారుడు గద్దర్ అని కొనియాడారు. గద్దర్ ను కోల్పోవడం ఆయన ఒక్క కుటుంబానికే కాదు సమస్త తెలంగాణ సమాజం ఒక కుటుంబ సభ్యుని కోల్పోయినట్టుగా దుఃఖంతో ఉందన్నారు. గద్దరన్న జీవితం ప్రజాస్వామిక వాదులకు,అట్టడుగు వర్గాల ఆకాంక్షల సాధన కోసం జరుగుతున్న ఉద్యమాలకు స్ఫూర్తి నిస్తాయని పేర్కొన్నారు.గద్దర్ కుటుంబీకులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కాసాని వెంట టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షుడు హాబీబ్ మహమ్మద్, నల్గొండ పార్లమెంటు అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# భోళా శంకర్ 'వాల్తేరు వీరయ్య' కు మించిన హిట్ అవుతుంది

**: గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మెగాస్టార్ చిరంజీవి**

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, కీర్తి సురేష్, సుశాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్ ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ టాప్ ట్రెండింగ్ లో వుంది. 'భోళా శంకర్' ఆగస్టు 11న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్,ఏఎం రత్నం, దర్శకులు గోపీచంద్ మలినేని, బాబీ, వంశీ పైడిపల్లి, సంపత్ నంది, బుచ్చిబాబు సాన తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. అమ్మ ప్రేమ ఏనాటికి పాతదవదు బోర్ కొట్టదు. అలాగే అభిమానులు చూపించిన ప్రేమ కేరింతలు ఎప్పుడు విన్నా ఫ్రెష్ గా వుంటుంది. ఎప్పుడు చెవినపడ్డా హృదయాన్ని కదిలిస్తుంది. భగవంతుడు నాకు ఇలాంటి జన్మ ఇచ్చినందుకు సర్వాద కృతజ్ఞుడినై వుంటాను. భోళా శంకర్ నాకు నచ్చింది కాబట్టే చేశాను. అంతగా నచ్చిన సినిమా మీ అందరి చేత మార్కులు వేయించుకుంటుదనే ధైర్యంతోనే ఆగస్ట్11న సినిమాని మీ ముందుకు రాబోతుంది. మంచి కంటెంట్ వున్నపుడు రీమేక్ చేయడంలో తప్పు లేదు. వేదాళం మంచి సినిమా. మొన్న బ్రో వేడుకలో కళ్యాణ్ బాబు చెప్పినట్లు ఇండస్ట్రీ అనేది ఒకరిసొత్తు కాదు. ఇది అందరిది. ప్రతిభని ప్రోత్సహించడానికి మా వంతు ప్రయత్నం చేస్తాం. ప్రతిభని ప్రోత్సహించడం నా భాద్యత. కొత్తరక్తం వస్తేనే కొత్త ఎనర్జీ వస్తుంది. ఇండస్ట్రీ అక్షయ పాత్ర లాంటింది. ఎంతమంది వచ్చినా సరే అన్నం పెడుతుంది. కేవలం స్టార్స్ మాత్రమే వుండే ఇండస్ట్రీలో ఇక్కడ రాణిస్తాననే గట్టి నమ్మకంతో వచ్చాను. నా ప్రతిభని గుర్తించిన ప్రేక్షకులే లేకుంటే నేను ఈ స్థాయిలో ఉండేవాడని కాదు. అందుకే నేను ఏది చేసిన ప్రేక్షకులు ఎలా రియాక్ట్ అవుతారనేదానిపైనే నా ద్రుష్టి వుంటుంది. నన్ను ఆదరించింది చేయూత నిచ్చింది ప్రేక్షకులు, ఆ తర్వాత పరిశ్రమ. ఎవరు ముందు ఇచ్చిన నాకు సర్వాద కృతజ్ఞత వుంటుంది. మిల్కీబ్యూటీ పాటలో ఇంత యంగ్ గా ఎలా కనిపిస్తున్నారని అడుగుతున్నారు. ఇది అభిమానులు ఇచ్చిన ఎనర్జీ. ఇది నా గుండెలోపలి నుంచి వచ్చే మాట. దర్శకుడు మెహర్ రమేష్ ఈ సినిమాకి పూర్తి స్థాయి న్యాయం చేశాడు. ఇండస్ట్రీలో మరో తమ్ముడని గర్వించేలా ఈ సినిమా విజయం ద్వారా మీ ఆశీస్సులు కూడా పొందుతారు.

రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ప్రాణం పెట్టి ఫైట్స్ డిజైన్ చేశారు. డడ్లీ అద్భుతమైన పని తీరు కనబరిచారు. చాలా అందంగా చూపించారు. తనతో మళ్ళీ వర్క్ చేయాలనీ వుంది. పాత్ర నిడివి ఎంత ఉన్నా సరే నటిస్తానంటూ ముందుకొచ్చిన సుశాంత్‌కు థ్యాంక్స్. నాతో డ్యాన్స్ చేసినప్పుడు ఒకవైపు టెన్షన్ మరో వైపు ఎక్సయిట్ మెంట్ తో వున్నాడు. తన హుషారు తెరపై చూస్తారు. ఆది, గెటప్ శీను, లోబో, వేణు , బిత్తిరి సత్తి ఇలా ఎంతోమంది నటీ నటులతో సెట్స్ లో సందడిగా వుండేది. ఇందులో శ్రీముఖి తో కొన్ని సన్నివేశాలు వుంటాయి, అందులో నేను కాదు కళ్యాణ్ బాబు గుర్తుకువస్తారు (నవ్వుతూ). తమన్నా ఇందులో మాస్ కామెడీ పాత్ర చేసింది. తన పాత్ర చాలా బావుంటుంది. కీర్తి సురేష్ మహానటి. మా ఇంట్లో బిడ్డల అనిపిస్తుంది. మేమిద్దరం ఇందులో అన్నాచెల్లెలుగా నటించాం. అది సినిమా వరకే పరిమితంకావాలని, బయట అన్నయ్య అని పిలవొద్దని చెప్పా (నవ్వుతూ). మహానటి చిత్రంలోని కీర్తి నటన చూశాక నాకు మాటలు రాలేదు. మీ అమ్మాయికి జాతీయ అవార్డ్ వస్తుందని వాళ్ళ అమ్మగారితో చెప్పాను. నా వాక్కు నిజమైంది. భోళా శంకర్ లో మా ఇద్దరి సీన్స్ పండుతాయి. మణిశర్మ గారి అబ్బాయి మహతి స్వరసాగర్ అద్భుతమైన సంగీతం అందించాడు. అన్ని రకాల పాటలు ఇచ్చారు. తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటాడు. ఆర్ట్ డైరెక్టర్ ఎ.ఎస్. ప్రకాశ్ టాలెంట్ తో కట్టిపడేశారు. ఈ సినిమాలో అద్భుతమైన ఆర్ట్ వర్క్ చేశారు. ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేశ్ ఇంకా పనిలో నిమగ్నమై ఉన్నారు. చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. శేఖర్ మాస్టర్ అన్ని పాటలకు మంచి డ్యాన్స్ మూమెంట్స్ కంపోజ్ చేశారు. నిర్మాత అనిల్ సుంకర గారి తండ్రి రామ్ బ్రహ్మం సుంకర. ఆయన పేరు వేస్తే ఆయన ఆశీస్సులు ఉన్నట్లే. అనిల్ గారికి సినిమా అంటే ప్యాషన్. ఆయనకికి డబ్బు కంటే విజయం ముఖ్యం. ఇటివలే సామజవరగమన అనే చిన్న సినిమాతో పెద్ద విజయం సాధించారు. ఆయన మొహంలో నవ్వు చూస్తుంటే భోళా విజయం సాధిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. మీ అందరి ఆశీస్సులలతో భోళా శంకర్ తప్పకుండా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాకి పని చేసిన నటినటులకు, సాంకేతిక నిపుణులకు పేరుపేరునా ధన్యవాదాలు. మీ అందరి ఆశీస్సులతో భోళా శంకర్ నాకు 'వాల్తేరు వీరయ్య' కు మించిన హిట్ అవుతుందని ఆకాంక్షిస్తున్నాను'' అని అన్నారు.

# పెళ్లి గురించి ఇలియానా అప్పడే హింట్ ఇచ్చిందా?

బ్యూటీ ఇలియానా గత కొంత కాలంగా తన అభిమానులతో పాటు అందరిని కూడా సస్పెన్స్ లో ఉంచింది. తాను గర్భంతో ఉన్న విషయాన్ని ప్రకటించింది కానీ.. తాను పెళ్లి చేసుకున్నాను లేదా తాను రిలేషన్ లో ఉన్నాను అనే విషయాన్ని వెల్లడించలేదు. సరే గర్భం దాల్చింది కనుక రిలేషన్ లో ఉండి ఉంటుందని అనుకున్నా.. గత కొన్ని నెలలుగా ఇలియానా గురించి మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతూనే ఉంది. ఇలియానా సోషల్ మీడియాలో తన బేబీ బంప్ తో కనిపించిన ప్రతి సారి కూడా ఆ బిడ్డకు తండ్రి ఎవరై ఉంటారు.. ఇలియానా తో ప్రేమలో ఉన్న ఆ వ్యక్తి ఎవరై ఉంటారు అంటూ అంతా మాట్లాడుకుంటూ ఉండగా ఇటీవల ఇలియానా తన ప్రియుడిని పరిచయం చేసింది. Also Read - కొట్టరా కొట్టు తినుమారు.. భోళా నుంచి మరో మాస్ బీట్ అతడు ప్రియుడు మాత్రమే కాదు తన భర్త అని కూడా వెల్లడించింది. మే 13వ తారీకున ఇలియానా మైఖేల్ డోలన్ ను సన్నిహితుల సమక్షంలో పెళ్లి చేసుకుంది. పెళ్లి రోజు ఇలియానా సోషల్ మీడియాలో వైట్ డ్రెస్ తో ఉన్న ఒక ఫోటోను షేర్ చేసి తన పెళ్లి అన్నట్లుగా హింట్ ఇచ్చింది కానీ ఎవరు కూడా కనిపెట్టలేకపోయారు. ఆ రోజు పెళ్లి గురించి ఇలియానా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఆమె పెళ్లి విషయం పై ఏ ఒక్కరు కూడా ఊహించలేకపోయారు. మొత్తానికి ఇలియానా వ్యవహారం కు తెర పడినట్లు అయింది. కొడుకుకు జన్మనిచ్చిన ఇలియానా హీరోయిన్ గా మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అనేది చూడాలి.



# జవాన్‌లో మరోసారి లుంగీ డాన్స్‌తో..




బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్‌కి లుంగీతో ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది. గతంలో ఆయన కథానాయకుడిగా నటించిన చెన్నై ఎక్స్‌ప్రెస్ చిత్రంలో లుంగీ డాన్స్ సాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పుడే కాదు రీసెంట్‌గా రిలీజైన జవాన్ సినిమాలో దుమ్మే దులిపేలా ... సాంగ్‌లోనూ లుంగీతో షారూఖ్‌కి ఉన్న అనుబంధం మరోసారి తేట తెల్లమైంది. ఈ సాంగ్ మ్యూజిక్ చార్ట్‌స్‌లో ప్రపంచ వ్యాప్తంగా పాటకు తగ్గట్టే నిజంగా టాప్‌లో ఉండి దుమ్ము దులుపుతోంది.యాదృచ్చికంగానే జరిగినా లుంగీ కట్టుకుని డాన్స్ చేయటం అనేది షారూఖ్‌కి లక్ అనే చెప్పాలి. షారూక్‌ఖాన్ పవర్‌తో పాటు లుంగీ కూడా లక్ కూడా తోడైందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కేవలం షారూఖ్ మాత్రమే కాదు.. వెనుక ఉండే వెయ్యి మందికి పైగా బ్యాగ్రౌండ్ డాన్సర్స్ సైతం లుంగీ కట్టుకుని డాన్స్ చేయటం వల్ల పాటకు ఓ ప్రత్యేకమైన స్టైల్ క్రియేట్ అయ్యింది. ఈ పాటలో మరో అనుకోకుండా కలిసి వచ్చిన మరో విషయమేమంటే ఇందులో ప్రియమణి కూడా ఉండటం. చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో ఆమె షారూఖ్‌తో కలిసి లుంగీ డాన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఆమె కింగ్ ఖాన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. 1,2,3,4 గెట్ ఆన్ ది డాన్స్ ఫ్లోర్ అంటూ షారూక్, ప్రియమణిని మరోసారి చూసి ఫ్యాన్స్ ఎంజాయ్ చేయబోతున్నారు. లార్జర్ దేన్ లైఫ్ విజువల్స్, పాజిటివ్ ఎనర్జీతో ఈ పాట షారూఖ్‌కి మ్యూజిక్‌పై ఉన్న కనెక్షన్‌ను ఎలివేట్ చేస్తోంది. ఈ పాటకు 24 గంటల్లోనే 46 మిలియన్ వ్యూస్ రావటం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'జవాన్' చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. సెప్టెంబర్ 7న 'జవాన్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుంది.

# తాప్సీ అందాలకు ఫిదా

ఈ హ్యాటీ బ్యూటీ సోషల్ మీడియాలోనూ చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పడు తన ఫోటోలను షేర్ చేస్తూ, అభిమానులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ శారీలో దర్శనమిచ్చింది. ఇలా తాప్సీని చూడటానికి రెండు కళ్లు సరిపోవడం లేదు. ఫ్లోర్ మీద వయ్యారంగా పడుకొని ఫోజులు ఇచ్చింది. భోళా నుంచి మరో మాస్ బీట్ ఆమె తన నడుము అందాలను అందాలను ఎరగా వేసి, సూపర్ హాట్ గా కనిపిస్తోంది. తలలో చీరకు మ్యాచింగ్ ఎర్ర గులాబీ పెట్టుకొని తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. ఇక నడుముకు సన్నని హిప్ బెల్ట్ పెట్టింది. ప్రస్తుతం ఈ ఫోటో వైరల్ గా మారింది. తాప్సీ అందాలకు కుర్రాళ్లు ఫిదా అయిపోతున్నారు. ముఖ్యంగా ఆమె నడుము పైనే అందరి కళ్లూ ఉన్నాయి. ఏమి నడుమురా బాబోయ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. టాలీవుడ్ లో ఝుమ్మందినాదం అనే సినిమాతో మెరిసింది. ఆ సినిమాలో ముద్దుగా, బొద్దుగా క్యూట్ గా కనిపించి ఆకట్టుకుంది. కానీ ఇప్పుడు ఆమె లుక్ పూర్తిగా మారిపోయింది. సన్నజాజి తీగలా మారిపోయింది. తెలుగులో చాలా సినిమాలు చేసినా పెద్దగా గుర్తింపు, సక్సెస్ రాలేదనే చెప్పాలి. అందుకే తన మకాం మొత్తం బాలీవుడ్ కి మార్చేసింది. అక్కడ ఆమెకు ఉమెన్ సెంట్రిక్ కథలు వస్తున్నాయి.. ఆమె తన నటనతోనూ సినిమాలను హిట్ చేస్తోంది. ఆమె చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బాగానే సక్సెస్ అవుతున్నాయి. ఓటీటీలోనూ తాప్సీ సినిమాలకు మంచి ఆదరణ ఉంటోంది. వరస హిట్లతో దూసుకుపోతోంది. ఇక తాప్సీ ఫిట్నెస్ మీద ఈ మధ్య ఫోకస్ ఎక్కువ పెడుతుంది. ఎప్పటికప్పడు తన ఫిట్నెస్ వీడియోలు కూడా షేర్ చేస్తూ ఉంటుంది.

# ధీమహి చిత్రం ఫస్ట్ లుక్ విడుదల



కెప్టెన్ కుక్ ఫిలిమ్స్ పతాకంపై 7:11PM చిత్రం ఫేమ్ సాహస్ పగడాల హీరోగా నటించిన సినిమా 'ధీమహి'. విరాట్ కపూర్, సాహస్ పగడాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సాహస్ పగడాల, నవీన్ కంటె దర్శకులు. ఇందులో నిఖిత చోప్రా హీరోయిన్. షారోన్ రవి సంగీతం అందించారు. షూటింగ్ మరియు నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీ తో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఈ చిత్రం యొక్క మొదటి పోస్టర్ ను విడుదల చేశారు చిత్ర యూనిట్. అనంతరం చిత్ర యూనిట్ మాట్లాడుతూ "ధీమహి చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. 7:11 చిత్రం లో నటించిన సాహస్ పగడాల ఈ చిత్రం లో నటిస్తూ, స్వీయ దర్శకత్వం వహించారు. ఇది ఒక థ్రిల్లర్ చిత్రం. షూటింగ్ మరియు నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. మా చిత్రం లోని పాటలను త్వరలో జీ మ్యూజిక్ కంపెనీ ద్వారా విడుదల చేస్తాము. ప్రస్తుతం సెన్సార్ పనుల్లో ఉన్నాము. సినిమా చాలా కొత్తగా ఉంటుంది, త్వరలోనే ట్రైలర్ తో మీ ముందుకు వస్తాం. మంచి రిలీజ్ డేట్ చూసుకుని చిత్రాన్ని విడుదల చేస్తాము" అని తెలిపారు.





# ఆగస్టు 9న 'ఖుషి' ట్రైలర్ రిలీజ్

విజయ్ దేవరకొండ, సమంత హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ఖుషి. పాన్ ఇండియా స్థాయిలో నిర్మితమవుతున్న ఈ మూవీని దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఖుషి సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. సెప్టెంబర్ 1న గ్రాండ్ గా రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ట్రైలర్ ను ఈ నెల 9న విడుదల చేయబోతున్నారు. ఇప్పటిదాకా ఖుషి నుంచి రిలీజ్ చేసిన లిరికల్ పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. హిషామ్ అబ్దుల్ వాహబ్ అందించిన పాటలు రికార్డ్ వ్యూస్ రాబడుతున్నాయి. ఖుషి ట్రైలర్ పై కూడా భారీ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. సెప్టెంబర్ 1న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతోన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.